పేజీలు :12
వేల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 164 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 15-9-2026 పేజీలు 12 వేల 5/-

## ఉగ్రవాది మసూద్ అజార్‌ను పట్టిస్తే రూ.70 లక్షల రివార్డు: పాక్



న్యూ ఢిల్లీ, మీడియా టుడే: ఉగ్రవాదులకు నిధులు అందకుండా పాక్ తీసుకున్న చర్యలను సమీక్షించేందుకు ఫైనాన్షి యల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో ఉగ్రవా దాన్ని కట్టడి చేసేందుకు పెద్ద కసరత్తు చేసుకున్నామని చెప్పుకునేందుకు పాక్ రంగంలోకి దిగింది. జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ అధినేత మసూద్ అజార్‌ను పట్టించిన వారికి ఇచ్చే రివార్డును 70 లక్షల రూపాయలకు (పాక్ కరెన్సీ) పెంచింది. ఈ సమీక్షలో పాక్ విఫలమైతే మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేరాల్సి ఉంటుంది. దీంతో, అంతర్జాతీయ సంస్థల నిఘా పెరిగి పాక్‌కు ఆర్థిక లావాదేవీలు జరపడం మరింత కష్టంగా మారుతుంది. భారత్‌లో జరిగిన అనేక ఉగ్రదాడుల వెనుక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ జైష్ ఉందన్న విషయం తెలిసిందే. పాక్ కేంద్రంగానే మసూద్ అజార్ తన కార్యకలా పాలను సాగిస్తుంటాడు. కానీ, అతడు తమ దేశంలో లేడని పాక్ ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుంటుంది. ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బహావల్‌పూర్‌లోని ఓ జైషే మహ్మద్ కేంద్రంపై భారత్ దాడి కూడా చేసింది. పాక్ జాతీయ దర్యాప్తు సంస్థ రూపొందించిన టాప్ ఉగ్రవాదుల జాబితాలో మసూద్ పేరును చేర్చారు. మసూద్ అజార్‌ను ఐక్యరాజ్య సమితి కూడా గ్లోబల్ టెర్రరిస్టుగా ప్రకటించింది. భారత్‌లో 2001లో జరిగిన పార్లమెంటు దాడి, 2008 నాటి ముంబై దాడులు, 2016 పఠాన్ కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 నాటి పుల్వామా బాంబు దాడి ఘటనల్లో జైష్ హస్తం ఉందని భారత వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. గతేడాది ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో కూడా మసూద్ పేరు తెరపైకి వచ్చింది. 1995లోనే భారత్ మసూద్‌ను అరెస్టు చేసింది. అయితే, 1999లో విమానం హైజాక్ నేపథ్యంలో ప్రయాణికులను కాపాడుకునేందుకు మసూద్‌ను భారత్ విడిచిపెట్టాల్సి వచ్చింది.

## బీఆర్ఎస్‌కు దమ్ముంటే తలసానికి ప్రతిపక్ష నేతగా అవకాశం ఇవ్వాలి: మహేశ్ గౌడ్



హైదరాబాద్, సెప్టెంబర్ 14: మీడియా టుడే
గాంధీభవన్‌లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహేశ్ మాట్లాడుతూ.. పండగ రోజు రాజకీయాలు మాట్లాడాలని లేదని.. కానీ ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతంతో తప్పడం లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ రాజకీయ పాలసీలను శుద్ధి చేయాలని.. బీఆర్ఎస్ ఆలోచనలను శుద్ధి చేయాలని వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి అసెంబ్లీకి దళితుడిని స్పీకర్ చేశారని.. బీసీ బిడ్డ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సీఎం చేశారన్నారు. బీఆర్ఎస్‌కు దమ్ముంటే తలసానికి ప్రతిపక్ష నేతగా అవకాశం ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. చేతుల్లో ఉన్న పని చేస్తే కేసీఆర్‌ను నమ్ముతామన్నారు. కేసీఆర్ ఎల్లుండి(సెప్టెంబర్ 16) అసెంబ్లీ సమావేశాలకు రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ వస్తే బీఆర్ఎస్ నేతలపై ఉన్న సస్పెన్షన్ ఎత్తేయాలని స్పీకర్‌ను కోరుతామని అన్నారు. స్పీకర్‌ను కులం పేరుతో దూషించారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు వ్యాఖ్యలు బీఆర్ఎస్ వైఖరికి నిదర్శనమన్నారు. తాతా మధు చేసినవి అనుకోకుండా జారిన మాటలు కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నరనరానా దళిత వ్యతిరేకత ఉంటుందని వ్యాఖ్యానించారు.

**దళితులపై ఎందుకంత అక్కసు..**

ఉద్యమంలో కేసీఆర్ దళిత కార్డు వాడారని.. దళిత కవులు, కళాకారులను ఆయన ఎలా అవమానపరిచారో చూశామని మహేశ్ అన్నారు. కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో దళితులపై దాడులు, అత్యాచారాలు జరిగాయని మండిపడ్డారు. ఉప ఎన్నికల కోసమే కేసీఆర్ దళితబంధు తెచ్చారని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలు పెట్టినంత మాత్రానా వారసులు కాలేరని తెలిపారు. 'దళితులు నడిచిన రోడ్డును శుద్ధి చేయడమేంటి? దళితులపై బీఆర్ఎస్ నేతలకు ఇంత అక్కసు ఉందా?' అంటూ మహేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మీనాక్షి అంశంపై..**

తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అంశంపై మహేశ్ మాట్లాడారు. మీనాక్షి విదేశాల్లో చదువుకోవడానికి వెళు తున్నారని చెప్పారు. ఆమె విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలన్నారు. కొత్త ఇన్‌ఛార్జ్ విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. కొండా సురేఖను అధిష్ఠానం పిలిచిందన్న అంశంపై తనకు సమాచారం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## నేపాల్‌కు రోజుకు 18 గంటల పాటు భారత్ నుంచి విద్యుత్

ఢిల్లీ, సెప్టెంబర్ 14: మీడియా టుడే
ఇటీవల వచ్చిన తీవ్రమైన వరదల వల్ల నేపాల్‌లోని జలవిద్యుత్ ప్రాజెక్టులు భారీగా దెబ్బతినడంతో ఆ దేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. ఈ సంక్షోభ సమయంలో పొరుగున ఉన్న నేపాల్‌ను ఆదుకోవడానికి భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ కి రోజుకు 18 గంటల పాటు (అర్ధరాత్రి 00:00 గంటల నుంచి సాయంత్రం 18:00 గంటల వరకు) విద్యుత్‌ను ఎగుమతి చేసేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారిక అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం 2026 సెప్టెంబర్ 13 నుంచి 2026 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుంది. ముజఫ్ఫర్‌పూర్ – ధాల్కేబార్ డబుల్ సర్క్యూట్ లైన్ ద్వారా గరిష్ఠంగా 600 మెగావాట్లు, తనాక్‌పూర్ – మహేంద్రనగర్ సింగిల్ సర్క్యూట్ లైన్ ద్వారా 54 మెగావాట్ల వరకు విద్యుత్‌ను భారత్ ఎగుమతి చేయనుంది. 2027 జనవరి నుంచి ఎంత పరిమాణంలో విద్యుత్‌ను అందించాలనే దానిపై 2026 డిసెంబర్‌లో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్ విద్యుత్ అవసరాలను తీర్చడం వల్ల రెండు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ దౌత్య, ఇంధన సహకారం మరింత బలపడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో తెలిపింది. కష్టకాలం లో పొరుగు దేశాలకు అండగా నిలబడే భారత దౌత్య విధానానికిఇది మరొక నిదర్శనంగా నిలిచింది.

## నల్లగొండలో కేటీఆర్ పాదయాత్ర చేస్తే.. నేనూ చేస్తా: మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 14: కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ నాటికి మూడేళ్లు పూర్తవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈరోజు(సోమవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. దేశంలో లేని పథకాలను ప్రజాప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నల్లగొండలో వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. తెలంగాణలో ప్రతి మండల కేంద్రాలకు జిల్లా కేంద్రాలకు రెండేళ్లలో డబుల్ రోడ్లు నిర్మిస్తామని.. హడ్కో రుణంతో హ్యామ్ రోడ్ల పనులను చేపడుతున్నామని తెలిపారు. రోడ్లు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. రూ.12,073 కోట్లతో హైదరాబాద్ -విజయవాడ ఆరు లైన్లకు వచ్చే నెల(అక్టోబర్) టెండర్లను పిలిపించనున్నట్లు మంత్రి తెలిపారు. జనవరిలో పనులను మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. కేటీఆర్ నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేస్తే... తాను చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి దాడి చేయడం దుర్మార్గమైన చర్య: కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 14: మీడియా టుడే
రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో రౌడీలు, గూండాల రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన పీఆర్వో మహేశ్, పీఏ మహేందర్ రెడ్డిలపై పోలీస్ స్టేషన్‌లో జరిగిన దాడిపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఉదయం విచారణ కోసం రమ్మని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు రాత్రి సమయం దాకా ఎందుకు విచారణ చేయలేదు. ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేసి.. నా పీర్వో, పీఏలపై మూకుమ్మడి దాడికి పాల్పడాలని కుట్ర పన్నారు. లేకపోతే, నగరం నడిబొడ్డున ఉన్న సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏకంగా 15 మంది రౌడీలు చొరబడి విచారణకు హాజరయిన వారిపై దాడి చేయడమేంటీ? ఇది అత్యంత దుర్మార్గమైన చర్య. అసలు వాళ్లు రౌడీలేనా..? లేదా ఇది కాంగ్రెస్ గూండాల పనా..? లేకపోతే పోలీసులకే ముసుగులు వేసి ఈ కుట్ర పన్ని వారిపై దాడి చేయించారా..? ఈ దాడికి రాష్ట్ర హోం శాఖామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలి. వెంటనే ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలి' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ పీఆర్వో, పీఏలపై ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయ కక్షతో కేసుపెట్టి.. విచారణ చేయాలని స్టేషన్‌కు పిలిపించుని.. ఖాకీల సమక్షంలో ఈ దాడి చేయించడం వెనక ముమ్మాటికీ ముఖ్యమంత్రి హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పోలీస్ స్టేషన్ లోపల, వెలుపల ఉన్న అన్ని సీసీటీవీ ఫుటేజీలను వెంటనే భద్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అరాచక పర్వానికి పాల్పడిన ప్రతి ఒక్క కాంగ్రెస్ గుండాను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ కుర్చునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.ముసుగు ధరించిన గుండాల దాడిలో గాయపడ్డ పీఆర్వో మహేష్, పీఏ మహేందర్ రెడ్డికి వెంటనే రక్షణ కల్పించి వారికి మెరుగైన చికిత్స అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాగా.. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన ప్రదర్శనలు చేసిన నేపథ్యంలో ఘర్షణలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నిరసన సమయంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణల నేపథ్యంలో కేటీఆర్ పీఆర్వో, పీఏలను విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు పంపారు.

## ఇలాగైతే బార్బర్ జాబ్స్ కూడా పోతాయి: హర్ష్ గొయెంకా



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :మీడియా టుడే
ఏఐతో వైట్ కాలర్ జాబ్స్‌కు ముప్పు పొంచి ఉందన్న విషయాన్ని దాదాపుగా అందరూ అంగీకరిస్తున్నారు. అయితే, శారీరక శ్రమ, మనుషులకు మాత్రమే ఉండే ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన బ్లూకాలర్ జాబ్స్‌కు ఏఐతో ముప్పు తక్కువన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గొయెంకా షేర్ చేసిన ఓ బార్బర్ వీడియో ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. ఏఐ దెబ్బకు చివరకు బార్బర్ జాబ్స్ కూడా రిస్క్‌లో పడే ఛాన్స్ ఉందని వీడియోపై ఆయన కామెంట్ చేశారు. కోడింగ్, రీసెర్చ్, డేటా విశ్లేషణ వంటి జాబ్స్‌ను ప్రస్తుతం ఏఐ సులువుగా చేయగలుగుతోంది. అయితే, మనుషులు తమ చేతులు, వేళ్లను ఉపయోగిస్తూ ఒడుపుగా చేసే కొన్ని పనుల్లో మాత్రం దారుణంగా తడబడుతోంది. కానీ ఇలాంటి పనులనూ చేసే ఏఐ మోడల్స్ అభివృద్ధిపై కంపెనీలు దృష్టిపెట్టాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్స్‌కు సరైన ట్రైనింగ్ ఇస్తే అవి బ్లూకాలర్ జాబ్స్‌లో రాటుదేలతాయని అంటున్నారు. ఈ దిశగా ఏఐకి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు భారత్‌లో కూడా జోరందుకున్నాయి. ఇలాంటి ఓ ఏఐ ట్రెయినింగ్ వీడియోనే హర్ష్ గొయెంకా షేర్ చేశారు. ఈ వీడియోలోని బార్బర్ తన టోపీపై కెమెరా పెట్టుకుని కస్టమర్‌కు షేవింగ్ చేశాడు. అతడు షేవింగ్ చేస్తున్న తీరు, డబ్బాలోంచి క్రీమ్‌ను ఒడుపుగా బయటకు తీస్తున్న వైనాన్ని అతడి నెత్తిపై ఉన్న కెమెరా రికార్డు చేసింది. ఈ వీడియోలతో నిపుణులు కొత్త ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇచ్చి, ఏఐ రోబోలను మనుషుల్లా పనులు చేసేలా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, మనుషుల్లగా ఒడుపుగా పనులు చేసే రోబోలను అభివృద్ధి చేసేందుకు ఇంకా చాలా కాలం పడుతుందని కూడా కొందరు చెబుతున్నారు. బ్లూకాలర్ జాబ్స్‌కు ఇప్పటికిప్పుడు వచ్చే ముప్పేమీ లేనప్పటికీ, ఆ దిశగా అడుగులు పడుతున్నాయనేది అత్యధిక శాతం మంది చెప్పేమాట.

## బీఆర్ఎస్ నేత కుటుంబానికి మంత్రి లక్ష్మణ్ భరోసా



జగిత్యాల, సెప్టెంబర్ 14: మీడియా టుడే
ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన ఎండపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగన్ కుటుంబ సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్.. సోమవారం పరామర్శించారు. మృతుడి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన.. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తనవంతు సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. రాజకీయాలకు అతీతంగా బాధిత కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన పరిస్థితుల్లో వారికి ధైర్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన జగన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఆత్మహత్యకు ముందు జగన్ సోషల్ మీడియాలో కన్నీటి లేఖ రాయడం కుటుంబ సభ్యులు, స్థానికులను తీవ్ర విషాదానికి గురిచేసింది. జగన్ కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వారికి ప్రభుత్వపరంగా కూడా సహాయం అందించే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మృతుడి భార్యకు కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ముందుంటానని మంత్రి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.

## రూ.24.18 లక్షల విలువైన ఆల్ఫాజోలం పట్టివేత.. నలుగురి అరెస్ట్



హైదరాబాద్, సెప్టెంబర్ 14: మీడియా టుడే
గండిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో భారీగా ఆల్ఫాజోలం పట్టుబడింది. సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి మొత్తం 1.769 కిలోల ఆల్ఫాజోలాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.24.18 లక్షలు ఉంటుందని అంచనా. అలాగే ఆల్ఫాజోలాన్ని విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మెదక్, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు ఆల్ఫాజోలాన్ని విక్రయిస్తున్నారనే సమాచారంతో సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం.. మంచిరేవుల, గండిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మొదట వ్యాగనార్ కారులో తరలిస్తున్న 751 గ్రాముల ఆల్ఫాజోలంను స్వాధీనం చేసుకున్న అధికారులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరో కేసులో ఇదే ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న మరో ఇద్దరి వద్ద 1.18 కిలోల ఆల్ఫాజోలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మొత్తం 1.769 కేజీల ఆల్ఫాజోలం పట్టుబడింది. ఈ కేసులో మెదక్, మహబూబ్‌నగర్‌కు చెందిన లింగరాజు గౌడ్, టి.ఆంజనేయులు, ఆర్. రమేష్, కాటమయ్యలను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులకు ఆల్ఫాజోలం సరఫరా చేసిన మరో ఇద్దరిపై కూడా కేసు నమోదు చేసినట్లు సైబరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆల్ఫాజోలం, వాహనాలు, నిందితులను గండిపేట ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు వెల్లడించారు. కల్లు తయారీలో వినియోగించే ఆల్ఫాజోలాన్ని అక్రమంగా తీసుకువచ్చినా, దానితో కల్లు తయారు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఈ దాడిలో సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సూర కృష్ణ, ఎస్సై రమేష్, ట్రైనీ ఎస్సైలు రమణ, రమేష్, గిరి, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుళ్లు పెంటారెడ్డి, సాయికుమార్, శ్యామ్, శిల్ప, జయలక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు. పెద్ద మొత్తంలో ఆల్ఫాజోలాన్ని పట్టుకున్న సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంను కమిషనర్ సి.హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, జాయింట్ కమిషనర్ అంజన్ రావు, సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ జై హరి కిషన్ అభినందించారు.


## సుశాంత్ రాజ్‌పుత్ మేనేజర్ కేసులో కీలక పరిణామం.. రంగంలోకి సీబీఐ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :మీడియా టుడే
సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మేనేజర్ దిశా శాలియన్ మరణానికి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది. దిశా ప్రమాదవశాత్తు మరణించలేదని ఆమెను హత్య చేశారని ఆమె తండ్రి హైకోర్టులో వేసిన పిటిషన్ మేరకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య చేసుకోవడానికి కొన్ని రోజుల ముందే ఆయన మేనేజర్ దిశా శాలియన్ అనుమానాస్పద స్థితిలో బాల్కనీ నుంచి కింద పడి మరణించారు. ప్రమాదవశాత్తు బాల్కనీ నుంచి జారి పడి మరణించారని పోలీసులు కేసును మూసివేశారు. తన కూతురు ప్రమాదవశాత్తు మరణించలేదని.. ఆమెను హత్య చేశారని దిశా తండ్రి సతీశ్ శాలియన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుశాంత్ మరణానికి తన కూతురు మరణానికి సంబంధం ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే తన కూతురును హత్య చేసి ప్రమాదంగా సృష్టించారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు దీనిపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం లేదని.. అందుకే కోర్టును ఆశ్రయించానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాము

### టీఎంసీ రెబల్ ఎంపీ ప్రకటన



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 :మీడియా టుడే
టీఎంసీ రెబల్ నేత, కూచ్ బేహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బాసునియా తాజాగా సంచలన ప్రకటన చేశారు. టీఎంసీ నుంచి బయటకు వచ్చిన 17 మంది రెబల్ ఎంపీలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై తిరుగు బాటు బావుటా ఎగురవేసిన 20 మంది ఎంపీలు నేషనలిస్టు పార్టీలో చేరిన విషయం తెలిసిందే. వీరిలో 17 మంది బీజేపీలోకి మారేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ జగదీశ్ అన్నారు. 'మాలో 17 మంది ఎంపీలు బీజేపీలో చేరనున్నారు. మొత్తం ఎంపీల్లో ఈ సంఖ్య మూడింట రెండువంతులు కాబట్టి మాకు యాంటీ డిఫెక్షన్ లా వర్తించదు' అని చెప్పారు. ఈ పరిణామాలకు బీజేపీ దూరంగా జరిగే ప్రయత్నం చేసింది. పశ్చిమబెంగాల్ బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య మాట్లాడుతూ కేవలం పార్టీలో చేరతామంటూ వచ్చిన ప్రతి ఒక్కరినీ తాము చేర్చుకోబోమనిచెప్పారు. ఎంపీ జగదీశ్ కామెంట్స్‌పై మరో రెబల్ ఎంపీ శతాబ్దీ రాయ్ కూడా ఆచితూచి స్పందించారు. అవి జగదీశ్ వ్యక్తిగత వ్యాఖ్యలని అన్నారు. ఈ విషయంలో తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. మరో ఎంపీ అబూతాహిర్ ఖాన్ మాత్రం ఘాటుగా స్పందించారు. తమ తరఫున మాట్లాడే హక్కు ఆయనకు లేదని తేల్చి చెప్పారు. మైనారిటీ వర్గానికి చెందిన ఎంపీలు బయటనుంచే బీజేపీకి మద్దతు ఇస్తారన్న జగదీశ్ వ్యాఖ్యలను కూడా తాహిర్ ఖండించారు. 'మేము బీజేపీలో గానీ ఎన్‌డీఏలో గానీ చేరము.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ



**సూర్యాపేట, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు చేసి పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. పీఓపీ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగంతో నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. వినాయక మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలని, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా,ప్రశాంతవాతావరణంలోని ర్వహించాలనిపిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సారగండ్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, ఏనేపల్లి యాదగిరి, ఇండ్ల మనోజ్, పిట్టల శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, మేడి నాగరాజు, మధు, బిక్షం, హరీష్, మోర నరేష్, బి. నాగరాజు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లిలో శ్రీసురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి బోనాలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు14(మీడియా టుడ):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో సోమవారం రోజు శ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి, వన ఎల్లమ్మ తల్లి, వన మైసమ్మ తల్లి బోనాలను గౌడ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొని ఆయా దేవతామూర్తులకు ఘనంగా బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పాడిచేడు గ్రామంలో మాజీమంత్రి స్వర్గీయ ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు14(మీడియా టుడే):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పొడిచేడు గ్రామంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ,గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు, ఉప సర్పంచ్ బండ లింగయ్య, వార్డు సభ్యులు చిందాల బీరుమల్లు,అక్కన్నపెల్లి లింగమ్మ, నల్ల రామనర్సయ్య, జిట్ట నరసయ్య, ఈయనగా మచ్చగిరి,మాజీ సర్పంచులు వల్లందాస్ ధనమ్మ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, కప్ప వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు ఓర్సు నరసయ్య, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ గౌడ్, నర్ర బీరుమల్లు,కట్టంగూరు సైదులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రచ్చ శివకుమార్, జిట్ట లోకేష్, ఖమ్మంపాటి దశరథ, బండ శ్రీశైలం,ఓర్సు మల్లేశం,నాతి ఎల్లయ్య,జిట్ట చిన్న, కాసర్ల లక్ష్మయ్య, కడమంచి వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెబల్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి పూజ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు14(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో రెబల్స్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణపతి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ. వీరితోపాటుగా పొడిచేడు గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు, ఉప సర్పంచ్ బండ లింగయ్య, వార్డు మెంబర్స్ చిందాల బీరుమల్లు,అక్కినపల్లి లింగమ్మ,గ్రామ ప్రజలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ కమిటీ హాల్లో గణనాథుని నవరాత్రులు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు14(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బీసీ కాలనీ కమిటీ హాల్లో గణనాథుని నవరాత్రుల్లో భాగంగా సోమవారం మొదటి రోజు పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది.కాలనీ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాలను విజయవంతగా నిర్వహించడం జరిగింది.

## ఘనంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు

**నివాసంలో ప్రత్యేక ఆశీర్వచనాలు**

**- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 14 న్యూస్**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ుఖభీ×ఱజ చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు చల్లా నర్సింహారెడ్డికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంపూర్ణ ఆరోగ్యం, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలు లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చల్లా నర్సింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన మరింత విజయాలు సాధించాలని, రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయనకు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చల్లా నర్సింహారెడ్డి చేస్తున్న కృషిని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆయనకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది నవీన్ గౌడ్, జిల్లా కార్యదర్శి డిల్లీ శ్రీధర్, తుక్కుగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బూడిద శ్రీకాంత్ గౌడ్, అనిజిగూడ ఉపసర్పంచ్ డిల్లీ కృష్ణ, లేమూర్ గ్రామ అధ్యక్షులు మహమూద్ రహీమ్, పహాడీషరీఫ్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా, ×చీఖజ జనరల్ సెక్రటరీ అభిషేక్, జల్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, కొన్న ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు చల్లా నర్సింహారెడ్డిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేఎల్ఆర్

**ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష**



**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి సెప్టెంబర్ 14 న్యూస్**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. విఘ్నేశ్వరుడిఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా నానక్‌రామ్ గూడలోని తన కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కేఎల్ఆర్, ఆయన సతీమణి విజయలక్ష్మి దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో అన్ని విఘ్నాలు తొలగిపోయి సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పండుగ వేడుకల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కేఎల్ఆర్ కోరారు. పర్యావరణానికి హాని కలగకుండా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను వినియోగిస్తూ, నిమజ్జన కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. వినాయక చవితి ప్రజలందరిలో ఐక్యత, భక్తి, సోదరభావాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్న కేఎల్ఆర్, గణనాథుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 14**

వినాయక చవితి పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్నేశ్వరునికి ఉదయం పంచామృత నవకలాభిషేకాలు, గణపతి హోమం, వివిధ పత్రి పుష్పాలతో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన తుమ్మికూర, ఉండ్రాళ్ళ పాయసం, పులిహోర, దద్దోజనం, బెల్లం పొంగలి, సున్నుండలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరా, ధర్మకర్త శ్రీహరి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు- సర్పంచ్ పాలకీ సురేష్



**కోదాడ, సెప్టెంబర్ 14 (మీడియా టుడే)–:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ఆమోదించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రజా ప్రభుత్వానికి దోరకుంట గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదింపజేసి గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లును ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులుసీ తక్కకు,బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు, శాసనసభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బిల్లు ఆమోదం పొందటం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు దోహదపడు తుందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు..

## కోదాడ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):** కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి పుష్పాలు, పండ్లు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లోని కష్టాలు, విఘ్నాలు తొలగిపోయి ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజలంతా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**పోలీస్ సిబ్బంది ఐకమత్యంతో పనిచేయాలి: ఎస్పీ నరసింహ**




**సూర్యాపేట, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):** వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గణేశ మండపాన్ని సందర్శించిన ఎస్పీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. పోలీస్ సిబ్బంది పరస్పరం సహకరించుకుంటూ ఐకమత్యం, సమన్వయంతో విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలోముందుండాలని సూచించారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మద్దూం అలీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, నారాయణరాజు, జానయ్య, ఆర్ఎస్సైలు అశోక్, సాయిరాం, పోలీస్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజభాష హిందీకి రాజభోగం

**హిందీ భాషకు పెరుగుతున్న ఆదరణ**

**సెప్టెంబర్ 14 జాతీయ భాష హిందీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**




**జనగామ, పాలకుర్తి సెప్టెంబర్ 14, (గూడూరు లెనిన్ మీడియా టుడే ప్రతినిధి)** ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాష "మండలిన్" తర్వాతి స్థానం హిందీదే. మనదేశంలో హిందీ భాషది మొదటి స్థానమే. దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో ప్రజలు మాట్లాడే భాష హిందీనే కావడం గమనార్హం. హిందీ జాతీయ భాషతో పాటు అధికారిక భాషగా గుర్తించబడింది. రాజభాషగా గుర్తింపు పొందిన హిందీ భాషతో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండడంతో ప్రస్తుతం యువత నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. రాజ్యాంగం గుర్తించిన భాషలలో హిందీకి స్థానం దక్కడం ఈ భాషా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. హిందీ జాతీయ అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందింది. ప్రపంచ దేశాలలో 180 విశ్వవిద్యాలయాలలో హిందీ భాష పై అధ్యయనం పరిశోధనలు జరుగుతున్నాయి.

## ప్రసారమాధ్యంలో హిందీకి సుస్థిర స్థానం




దేశంలో సంస్కృత భాష సహకారంతో హిందీలో 8 లక్షల శబ్దాలను కొత్తగా ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14న హిందీ దివస్ దేశమంతటా ఘనంగా నిర్వహిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో జనరల్ స్టడీస్ లో వచ్చే ప్రశ్నలు ఇంగ్లీష్ తో పాటు హిందీ భాషలో కూడా ఉంటాయి, ఇంగ్లీషులో అవగాహన లోపం ఏర్పడితే హిందీని బట్టి అర్థం చేసుకునే వీలు ఈ భాష తెలిసిన వారికి ఉంటుంది. హిందీ కోర్సులను అధ్యయనం చేయడం ద్వారా బోధన రంగంలోనే కాకుండా ఇతర వృత్తిపరమైన రంగాల్లో ఉపాధి పొందవచ్చు. భారత్ సంచార్ నిగాం, జాతీయ బ్యాంకులు న్యాయస్థానాలు జీవిత బీమా చట్టసభల్లో అనువాదకులుగా జర్నలిజం వంటి రంగాల్లో ఉద్యోగాలకు హిందీ భాషా పరిజ్ఞానం ఉపయోగపడుతుంది.

## భారతీయులందరినీ ఏకం చేసి ఐక్యత పెంచేది హిందీ భాష



హిందీ భాష పై ఉన్న ప్రేమ, అభిమానంతో హిందీ నేర్చుకుని హిందీ పండిట్ శిక్షణ తీసుకున్నాను. హిందీ భాష నేర్చుకోవడంతో ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలు మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ నేర్చుకోవడం సులభం అయింది. ఇతర భాషల సాహిత్యాన్ని, కథలను, కథనాలను తెలుగులోకి, తెలుగులో పురస్కారాలు సాధించిన కొన్ని పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువాదం చేయగలుగుతున్నాను. హిందీ భాష వికాస సమితి ఏర్పాటు చేసి భాషా ప్రాముఖ్యత పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాను. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు హిందీ భాషలో ఉన్నత విద్యను అందిస్తున్నాను. పాఠశాలల్లో హిందీ పండిట్ లో కొరత వలన విద్యార్థులు హిందీ పై పట్టు సాదించలేకపోతున్నారు.గూడూరు లెనిన్ఎం.ఎ. హెచ్ పి టీ. హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాలకుర్తి.

## హిందీ పండిట్ శిక్షణ కళాశాలలకు అనుమతులు ఇవ్వాలి



దేశభాష అయినటువంటి హిందీ భాష అవసరం ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలలోని యూనివర్సిటీలు గుర్తించి హిందీ భాషను నేర్పించడం కోసం ప్రత్యేక సిలబస్ లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. మనదేశంలో హిందీ భాష పరిస్థితిని కొన్ని రాష్ట్రాలు కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయి. ఇది బాధాకరమైన విషయం, ఆలోచించే విషయం కూడా మన తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత హిందీ పండిట్ కళాశాలల అనుమతులు రద్దు చేసింది. 2014- 2015 సంవత్సరం తర్వాత లాంగ్వేజ్ పండిట్ సెట్ నిర్వహించలేదు. ఈ కారణంగా హిందీ భాషను నేర్చుకోవాలని అనుకునే వారు, ఉపాధ్యాయ శిక్షణకు అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు భాషాభిమానులు వేల సంఖ్యలో నష్టపోతున్నారు.నూర్జహాన్హిందీ ఉపాధ్యాయురాలుమహాత్మా జ్యోతిభా పూలె గురుకుల పాఠశాల కళాశాల దాన్వాయిగూడెం ఖమ్మం

## విద్యార్థి దశ నుండే భాషపై పట్టు సాధించేలా కృషి చేయాలి



హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, భారతదేశ భాషా వైవిధ్యంలో హిందీకి ఉన్న ప్రత్యేక స్థానాన్ని, మన మాతృభాషను గౌరవిస్తూనే ఇతర భాషలను కూడా నేర్చుకోవడం ద్వారా జ్ఞానాన్ని, స్నేహభావాన్ని మరియు జాతీయ సమైక్యతను పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు సూచిస్తున్నాను .హిందీ భాషపై విద్యార్థుల్లో మరింత ఆసక్తి కలిగించేందుకు హిందీ కవితలు, కథలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సంభాషణ కార్యక్రమాలు, పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీస్తున్నాను. బిట్ల శారదహిందీ ఉపాధ్యాయురాలు టిజీటీ. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పాలకుర్తి

## హిందీ భాషతో ఉద్యోగ అవకాశాలు



హిందీ భాషా ప్రాముఖ్యత ఎప్పుటికి తగ్గదు. బ్యాంకులు, తపాలా కార్యాలయాల్లో ఇప్పటికీ. హిందీ భాషాభివృద్ధికి కృషి జరుగుతోంది. హిందీ నేర్చుకోవడం వల్ల అనేక ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే వీలుండటంతో అదిశగా యువత ఆసక్తి కనబరుస్తున్నారు.ఎల్దాస్ శ్రీనివాస్హిందీ ఉపాధ్యాయులు దేశరాజుపల్లి కరీంనగర్

# బాలాపూర్ గణేశుని దర్శనానికి ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్‌కు ఆహ్వానం

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 14 న్యూస్**





వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బాలాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గణేష్ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులను ఆహ్వానించే కార్యక్రమం కొనసాగు తోంది. ఇందులో భాగంగా ఈరోజు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాశ్ గౌడ్ గారిని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గారిని కలిసి, బాలాపూర్‌లో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న బాలాపూర్ గణేశుని ఉత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించు కోవాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు .బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ గారు ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, బాలాపూర్ గణేష్ ఉత్సవాల ప్రాముఖ్యతను అభినందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ డివిజన్ అధ్యక్షులు నిరుడు శ్రీరాములు, గిరికటి కృష్ణంరాజు గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, డి. రవికుమార్, బి. రమేష్, జె. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు కోరారు. బాలాపూర్ గణేశుని ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలిచేలా ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# శుభోదయ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 14 న్యూస్**

జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ శుభోదయ కాలనీలో నూతనంగా నిర్మించిన శుభోదయ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అనంతరం చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కాలనీ వాసులు, స్థానికుల సంయుక్త కృషి, నిధులతో పాటు తనవంతు సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు, కాలనీ అభివృద్ధికి ఈ కమ్యూనిటీ హాల్ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.శుభోదయ కాలనీ సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, గిరికటి కృష్ణంరాజు గౌడ్, నరహరి గౌడ్, మహిపాల్ రెడ్డి, సుధాకర్, కాలనీ అధ్యక్షుడు కిష్టయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు

**జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్

**మీడియా టుడే , సెప్టెంబర్ 14**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలసి గణనాథునికి ప్రత్యేక పూజలు ని సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి గణపతులను పూజించాలని, ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, సి.ఐ మధుకర్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రావణ్ యాదవ్, సాయి కిరణ్, జునైద్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## హిందీ భాష మన దేశ ఐక్యతకు ప్రతీక



1949 సెప్టెంబర్ 14 న రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించ బడిన 22 భాషల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగింది.హిందీ భాష లిపి దేవనాగరి లిపి. హిందీ మన జాతీయ భాష. హిందీ భాష మన దేశ ఐక్యతకు ప్రతీక.హిందీ భాష నేడు జాతీయ భాష గానే కాకుండా అంతర్జాతీయ భాష గా కూడా అభివృద్ధి చెందుతుంది.విదేశీయులు భారతీయుల తో సంభాషించడం కొరకు హిందీ భాష ను నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.ఇది మనం గర్వించదగ్గ విషయం.హిందీ భాష ను గౌరవిద్దాం అదే సమయంలో మన మాతృభాషను మరియు భారతదేశం లోని అన్ని భాషలను సమానంగా గౌరవిద్దాం. నేను హిందీ భాష పై మక్కువతో నేను హిందీ పండిట్ ఉపాధ్యాయ శిక్షణతో పాటు పీజీ పూర్తి చేసి 2008 లో సంవత్సరం డిఎస్సీ లో జిల్లా మొదటి ర్యాంకు సాధించి హిందీ స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందాను. హిందీ భాష ప్రాముఖ్యత ఎన్నటికీ తగ్గదు. రానున్న రోజుల్లో హిందీ భాషదే పై చేయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయి. అందరికీ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు.ఎండీ మెహరున్నిసా బేగం హిందీ ఉపాధ్యాయురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి

## హిందీ భాష భారత దేశ జాతీయ భాషగా గుర్తింపు పొందింది



హిందీ భాషను భారతదేశంలో తెలిసిన ప్రజలు చాలామంది ఉన్నారు. హిందీ భాష మన దేశ స్వాతంత్రోద్యమంలో ఎంతగానో ఉపయోగపడింది. హిందీ భాష భారత దేశ ప్రజలని జోడించచే భాషే కానీ విభజన చేసేది కాదు, దేశంలో ప్రజలను ఏక త్రాటిలో నడిపించే భాష హిందీ భాష, ఈరోజు భారతదేశ ప్రజలకి హిందీ భాషా ద్వారా జీవనోపాధి కలుగుతుంది. మీడియా, బ్యాంక్, ఫిల్మ్ ఆది వివిధ రంగాలలో దీనికున్నటువంటి డిమాండ్ చాలా పెరిగింది. హిందీ భాష లిపి దేవనాగరి ఇందులో ఏదైతే రాయడం జరుగుతుందో అదే చదవడం జరుగుతుంది. హిందీ భాష ద్వారా భిన్నత్వంలో ఏకత్వమని రూపం కనిపిస్తుంది. అందరికీ హిందీ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మహమ్మద్ హమీద్ హిందీ ఉపాధ్యాయులు కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాలకుర్తి

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, సెప్టెంబర్ 14 (మీడియా టుడే)-:**



కోదాడ--విజయవాడ రోడ్డులో యునైటెడ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపం వద్ద గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి నిర్వాహకులు, స్థానిక యువత ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 14 :**



పటాన్‌చెరు పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, అప్పటి హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగింది. నిజాం పాలన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎందరో వీరులు ప్రాణత్యాగాలు చేశారు. భారతదేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13న ప్రారంభమైన "ఆపరేషన్ పోలో" అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో నిజాం పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో సంపూర్ణంగా విలీనమైన చారిత్రాత్మక రోజుగా నిలిచింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా లి"తెలంగాణ విమోచన దినోత్సవం"లిగా నిర్వహించడంలో విఫలమైందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజల ఆకాంక్షలను గౌరవించి సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు, పదాధికారులు, మండల, మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతికివిజయవంతంగాముగిసిన మొదటిరోజుపూజాకార్యక్రమం

**నేలకొండపల్లి సెప్టెంబర్ 14 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపలి పట్టణఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలోఅధ్యక్షుడురేగూరి హనుమంతరావు అధ్యక్షతనస్థానిక నేలకొండపల్లి శ్రీ కోనేరు ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారంవినాయకచతుర్థి సందర్భంగాగణేష్ మండపంఏర్పాటుచేసి గణపతికి మొదటిరోజు పూజాకార్యక్రమంతూపురాని మధుసూదన చార్యులురే గురిహను మంతరావు వాసవి దంపతులచేపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులకుతీర్థప్రసాదాలుఅందజేశారు.నవరాత్రులుభక్తిశ్రద్ధలతోనిర్వపి స్తామనిచెప్పారు.గణపతిఉత్సవాలకుసహాయసహకారాలుఅందిస్తున్నఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరికీ నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈరోజు భక్తులు పారేపల్లి స్నేహిత,రేపాలఉదయశ్రీ,శ్రీకృష్ణజ్యూవెలరీగేల్లాకృష్ణారావు,తెల్లాకులవెంకటేశ్వరరావు , మేళ్లచెరువుహనుమంతరావు ,తెల్లాకుల అశోక్, తెల్లాకుల రాంప్రసాద్మందడపు నారాయణ, అత్తులూరి హనుమంతరావు, భవనాస్ వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి చాటున దందాల సామ్రాజ్యమా

**వడ్డీ నుంచి రియల్ ఎస్టేట్ వరకు**

**కాంట్రాక్టు పనుల నుంచి భూ వ్యవహారాల దాకా పరిచయాలే పెట్టుబడిగా మారాయా?**

**కొత్తగూడెం ఏ పవర్‌హౌస్ బస్తీలో అసలు కథేంటి?**

సెప్టెంబర్ 14 వినోద్ మీడియా టుడే
ఒకప్పుడు ప్రజల కోసం పనిచేసిన నాయకత్వం.. ఇప్పుడు వ్యక్తిగత వ్యవహారాలకు అడ్డాగా మారిందా? పదవి ద్వారా వచ్చిన పరిచయాలు అధికారులతో ఏర్పడిన సాన్నిహిత్యం ఆ పరిచయాల చాటున సాగుతున్నాయన్న ఆరోపణలు ఇవన్నీ కలిపి చూస్తే పవర్‌హౌస్ బస్తీలో ఓ వ్యక్తి చుట్టూ అనేక అనుమానాలు ఎందుకు ముసురు కుంటున్నాయన్న ప్రశ్న తలెత్తుతోంది.వడ్డీ వ్యాపారం చిట్టీలు నిర్మాణాలు కాంట్రాక్టు పనులు భూముల క్రయవిక్రయాలు ఇలా ఒక్కో రంగంలో అడుగుపెడుతూ పరిధిని విస్తరించుకున్నారనే చర్చ జోరుగా సాగుతోంది.అసలు ఈ వ్యవహారాల వెనుక ఉన్న ఆర్థిక మూలాలు ఏమిటి? పదవి వచ్చిందా పరిచయాలే పెట్టుబడిగా మారాయా? ప్రజా పదవిలో ఉన్న సమయంలో ఏర్పడిన పరిచయాలు ఇప్పుడు వ్యాపార వ్యవహారాలకు ఉపయోగపడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మారుతున్నా పరిచయాల వలయం మాత్రం అలాగే కొనసాగుతోందన్న చర్చ స్థానికంగా ఉంది. ఒక సాధారణ వ్యక్తికి పర్మిషన్ కోసం నెలలు పట్టే వ్యవహారం కొందరికి మాత్రం ఇట్టే పూర్తవుతుందా? అధికారులు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తుల మధ్య సంబంధాలేమిటి? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**టెండర్ ఒకరి పేరు.. పనులు మరొకరి చేతిలోనా?**

ప్రభుత్వ, సింగరేణి పనుల విషయంలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. టెండర్ ఎవరి పేరుతో దక్కింది? కాంట్రాక్టర్ ఎవరు? సైట్‌లో పని చేయిస్తున్నది ఎవరు? డబ్బులు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంది.కాంట్రాక్టర్ అర్హతలు, టెండర్ పత్రాలు, వర్క్ ఆర్డర్లు, బిల్లుల వివరాలను అధికారులు పరిశీలిస్తే అసలు వ్యవహారం బయటపడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

**రెండు ఎకరాల భూమి ఎవరి హక్కు?**


ఏ పవర్‌హౌస్ బస్తీలో సుమారు రెండు ఎకరాల స్థలానికి సంబంధించిన వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. భూమి ఎవరిది? హక్కు ఎవరిది?వినియోగిస్తున్నది ఎవరు?రికార్డుల్లో పేరు ఎవరిది? వాస్తవ లబ్ధిదారు ఎవరు?ఎఇలాంటి ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.అది ప్రభుత్వ భూమా? సింగరేణి భూమా? ప్రైవేటు భూమా? అన్నది తేలాలంటే రెవెన్యూ, సింగరేణి, రిజిస్ట్రేషన్ రికార్డులను బహిర్గతం చేయాల్సిందే.

**బినామీ పేర్లతో భూముల దందా జరిగిందా?**

ఇతరుల పేర్లను ఉపయోగించి స్థలాల కొనుగోలు, అమ్మకాలు జరిగాయన్న సమాచారం కూడా స్థానికంగా చర్చకు వస్తోంది. పేరు ఒకరిది.. పెట్టుబడి మరొకరిదా? డాక్యుమెంట్ ఒకరి పేరు మీద లబ్ధి ఇంకొకరికి చేరిందా? అనే కోణంలో విచారణ జరిగితే అసలు లెక్క బయటపడే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.వడ్డీకి అప్పు చివరికి భూమి? వడ్డీకి డబ్బులు ఇవ్వడం చిట్టీల నిర్వహణ .అప్పులు చెల్లించలేని పరిస్థితుల్లో ఆస్తులపై ఒత్తిడి.. చివరికి భూముల వ్యవహారాల్లోకి ప్రవేశం.ఇలా ఓ క్రమబద్ధమైన వ్యవస్థలా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పు తీసుకున్నవారిపై ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలకు సంబంధించిన ఫిర్యాదులు, ఆధారాలు, లావాదేవీల వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**పర్మిషన్ అంటే పరిచయం.. పని అంటే సిఫార్సా?**

నిర్మాణ అనుమతులు, బోరు పర్మిషన్లు, ఇతర శాఖల అనుమతుల విషయంలో అసలు నిబంధనలు పాటిస్తున్నారా? లేక పరిచయాలే పనులు పూర్తి చేస్తున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక, కలప తదితర నిర్మాణ సామగ్రి తరలింపుపై కూడా నిబంధనలు పాటించారా? సంబంధిత పత్రాలు ఉన్నాయా? అన్నది అధికారులు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. ఆస్తులు ఎలా పెరిగాయి?




ప్రజాజీవితంలోకి వచ్చినప్పుడు ఉన్న ఆస్తులు ఎంత? ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎంత? ఈ మధ్యకాలంలో జరిగిన స్థలాల కొనుగోళ్లు ఎన్ని? ఎవరి పేర్లపై ఆస్తులు ఉన్నాయి? ఎవరి పేర్లపై రిజిస్ట్రేషన్లు జరిగాయి? పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికితేనే అసలు ఆర్థిక చిత్రం బయట పడుతుందన్న చర్చ జరుగుతోంది.అధికారుల దృష్టికి వెళ్తే అసలు లెక్క బయట పడుతుందా? భూ రికార్డులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కాంట్రాక్టు టెండర్లు వర్క్ ఆర్డర్లు.. బిల్లులు నిర్మాణ అనుమతులు బోరు పర్మిషన్లు వడ్డీ, చిట్టీల లావాదేవీలు ఇలా ఒక్కో అంశాన్ని విడివిడిగా కాకుండా సమగ్రంగా పరిశీలిస్తే అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశం ఉంది.

**పదవి అడ్డుగా మారిందా?**

**పరిచయాలు రక్షణ కవచమయ్యాయా?**

వ్యాపారాలు విస్తరించడానికి అధికార సంబంధాలు ఉపయోగపడ్డాయా?భూ వ్యవహారాల్లో అసలు లబ్ధిదారులు ఎవరు? ప్రస్తుతం ఏ పవర్‌హౌస్ బస్తీలో వినిపిస్తున్న ప్రశ్నలు ఇవే.ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి స్పందన ఏమిటి? అధికారిక రికార్డులు ఏం చెబుతున్నాయి? సంబంధిత శాఖలు విచారణకు సిద్ధమవుతాయా? అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. రికార్డులు బయటకు రావాలి. విచారణ జరగాలి. అప్పుడే ప్రచారమా వాస్తవమా అన్నది తేలనుంది.

## గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**ఆలయంలో ప్రత్యేక పూజలు..**

**నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు..**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 14 :**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని.. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి, సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు.. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు.. ఆశీర్వచనం అందజేశారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడ్చల్ జిల్లా కీసరగుట్ట దేవస్థానం పురోహితులు రవికుమార్ శర్మ గారితో మీడియాటుడే, చీ24 ఛానల్ రిపోర్టర్స్,నూతి విజయ్ కుమార్ , బొడ్డు శివ, వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ శర్మ

**మీడియాటుడే 14రావజూ**




శ్రీ రామలింగేశ్వరా స్వామి స్వామి వారు తెత్ర యుగం లో వొచ్చి ఇక్కడ పకృతి వాతావరణం చూసి ఇక్కడ శివలింగం పూజ చేస్తే బాగుంటది అన్ని... ఆంజనేయ స్వామి కాశీకి పంపించి అక్కడున్న శివలింగాలను ఒక శివలింగాన్ని తీసుకోరామని చెబుతారు. ఆంజనేయస్వామి 101 శివుని విగ్రహాలు తీసుకొస్తారు ఇక్కడికి... ఆంజనేయ స్వామి పూజ సమయం ధాటి పోవడం తో ఈశ్వరుని ప్రధాన చేస్తే స్వయంగా స్వయంబుగా వెలిసిండు శివుడు ....

## బి.తుర్కపల్లి - సూరారం మధ్య శాలిగౌరారం ప్రధాన కాలువ దుస్థితి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 14: రామన్నపే,ప్రతినిధి**
రామన్నపేట శాలిగౌరారం ప్రాజెక్టు నుండి వచ్చే ప్రధాన కాలువ రామన్నపేటమండలం బి.తుర్కపల్లి, సూరారం గ్రామాల మధ్య నుండి వెళుతోంది.వందల చెరువులను నింపే ఈ కాలువ ప్రస్తుతం పూడికతో,కలుపు మొక్కలతో నిండి నీటి ప్రవాహానికి అంతరాయం కలుగుతోంది.దీంతో ఆయకట్టు చెరువులకు నీరు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే కాలువను శుభ్రం చేసి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఏటూరునాగారంలో సేవా యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా మట్టి గణపతి ప్రతిష్టపనా

**భక్తిశ్రద్ధలతో గణనాథుడి ప్రతిష్ఠాపన.. ప్రత్యేక పూజలు**

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 (మీడియా టుడే)**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు అందుకున్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు సేవా యువజన సంఘం సభ్యులు, యువత ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ గారు, గౌరవ సలహాదారులు బిల్లా సత్యనారాయణ గారు, కందుకూరు సుధాకర్ గారు, గుర్రపు నరేష్ గారు, సేవా యువజన సంఘం యూత్ అధ్యక్షులు లింగాచారి గారు, అధ్యక్షులు బండారి లక్కీ గారు, కమిటీ సభ్యులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏటూరునాగారం మండల కేంద్రంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి. భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు

## 11 ఏళ్లుగా ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ - మాద్రి పృథ్వీరాజ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 14 :**
ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలోని న్యూ మార్కెట్ వద్ద భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఎండీర్ ఫౌండేషన్ గత 11 ఏళ్లుగా ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది ఆన్‌లైన్‌లో ముందుగా నమోదు చేసుకున్న భక్తులకు ఎండీర్ ఫౌండేషన్ కార్యాలయంలో స్థానిక ప్రజలకు కూడా విగ్రహాలను అందజేశారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి సహకరించిన స్థానిక ప్రజలకు, మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించిన భక్తులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితిని సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాలి నరం తెగిన పందెం కోడి పుంజుకి శస్త్ర చికిత్స

**కోదాడ, సెప్టెంబర్ 14 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం లో ఒక పందెం కోళ్ల పెంపకం దారుడు రాబోయే సంక్రాంతి పండగకోసం పెంచుకుంటున్న పందెం కోడికి అనుకోకుండా పక్కింటి రేకు తగిలి కాలి నరం తెగిపోయింది. కాలికి ఆధారమైన నరం పట్టే తెగిపోవడంతో పందేనికి సిద్ధమైన పుంజు కాస్త నేలపడింది. వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించగా తెగిన కాలు, నరాన్ని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అత్యవసర శస్త్ర చికిత్స ద్వారా తెగిపోయిన నరాల అంచులను కలిపి కుట్లు వేసి ఆపైన తెగిన కండరాలను చర్మాన్ని కుట్లతో మూసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు.



శస్త్రచికిత్స అనంతరం నిలదొక్కుకున్న కాలును చూసిన యజమాని కళ్లలో సంక్రాంతి సంబరాలు కనిపించాయి. శస్త్ర చికిత్సలో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, రోహిత్ పాల్గొన్నారు


## 80 వసంతాల ఎస్‌టియుటిఎస్ వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 14:రామన్నపేట,ప్రతినిధి**
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 80 వసంతాల ఎస్.టి.యు.టి.ఎస్ వైభవోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించడము జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మనుగడకు తోడ్పడాలని, విద్యార్థుల భావి భవిష్యత్తుకు ఎల్లప్పుడూ కృషి చేయాలని,మన ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కల్లూరి రమేష్,రాష్ట్ర కార్యదర్శి బకన గారి జంగయ్య, ఏ.ఐ.ఎస్టి.ఎఫ్ కౌన్సిల్ మెంబర్ బొమ్మగాని నాగభూషణం,ఎస్. టి.యు నాయకులు నరసింహ,వెంకటేశ్వర్లు, ఉయ్యాల బిక్షమయ్య పాల్గొన్నారు.

## రామన్నపేట పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**రామన్నపేట,మీడియా టుడే ప్రతినిధి కె.వి. సుధాకర్ రాజు శ్రీ గణేశాయ నమః**




ఒకసారి పార్వతీదేవి తన దేహంలోని పసుపుతో ఒక బాలుడిని సృష్టించి,అతనిని తన గృహానికి కాపలాగా నిలబడమని చెప్పింది.తల్లి ఆజ్ఞను పాటిస్తూ ఆ బాలుడు శివుడిని కూడా లోపలికి అనుమతించలేదు. కోపించిన శివుడు అతని తలను నరికాడు.పార్వతీదేవి దుఃఖంతో సృష్టిని అంతం చేస్తానని చెప్పడంతో, శివుడు ఏనుగు తలను అమర్చి ఆ బాలుడికి గణేశుడిగా ప్రాణం పోశాడు.తరువాత గణేశుడిని ప్రథమ పూజ్యుడిగా, విఘ్నాలను తొలగించే ఆదిదేవుడిగా ఆశీర్వదించాడు.ఈ కథ మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది.తల్లిదండ్రుల మాటను గౌరవించడం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడం జీవితంలో విజయానికి మార్గాలని.?? విఘ్నేశ్వరుని కృప మన అందరి జీవితాల్లో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను, నింపాలని కోరుకుంటూ ...వినాయకచవితి శుభాకాంక్షలు..శ్రీ గణేశాయ నమః! గణపతి బప్పా మోరియా!

## ప్రమాద భరితంగా సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభం పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది.


**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 14):**
అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ఉన్న సెంట్రల్ లైటింగ్ స్థంభం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభం మధ్యలో విరిగి వంకరగా ప్రమాద భరితంగా మారింది ప్రధాన రహదారి కూడా నిరంతరం వాహనాలు రాకపోకలు ఉంటాయి. స్థానికంగా చిరు వ్యాపారులు, వ్యాపార దుకాణాలు ఉన్నాయి. విద్యుత్ స్తంభం పడిపోక ముందే అధికారులు పట్టించుకుని సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని స్థానిక పట్టణ వాసులు ప్రజలు కోరుతున్నారు.



మీడియా టుడే
మంగళవారం, సెప్టెంబర్ 15 2026

# యువత చేతికి నైపుణ్య ఆయుధం

### ఉచిత కంప్యూటర్ శిక్షణతో ములుగు యువత భవిష్యత్తుకు బలమైన పునాది-భూక్య జంపన్న!



**ములుగు జిల్లా సెప్టెంబర్14(మీడియా టుడే)** ములుగు జిల్లా యువతీ యువకులు ఉపాధి రంగంలో ముందుకు సాగి, తమ భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో, సత్యం స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ద్వారా మూడు నెలల ఉచిత కంప్యూటర్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన, నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 19వ తేదీ, శనివారం, ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న కార్యాలయంలో నిర్వహించబడుతుంది. నేటి పోటీ ప్రపంచంలో యువతకు విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక అవగాహన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అవసరమని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఖరీదైన శిక్షణ పొందలేని యువతకు ఇది ఉపయోగ కరంగా ఉండనుంది. మూడు నెలల శిక్షణలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మెర్చాంట్ రేలషన్షిప్ ఎగ్జిక్యూటివ్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించబడుతుంది. శిక్షణ పొందే వారికి ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో పాటు రెండు జతల డ్రెస్‌లు అందించబడతాయి. శిక్షణను విజ యవం తంగా పూర్తిచేసుకున్న వారికి స్టేట్, సెంట్రల్ స్థాయి గుర్తింపు కలిగిన సర్టిఫికెట్లు అందించడంతో పాటు, అర్హత, ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "నేటి యువత చేతిలో సరైన నైపుణ్యం ఉంటేనే రేపటి భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. ములుగు జిల్లా యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించి ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం" అని అన్నారు. ములుగు జిల్లా యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని భూక్య జంపన్న కోరారు.

# పద్మశాలి యువజన సంఘం ఇరు వర్గాల పరస్పర దాడులు

**దాడుల్లో నలుగురికి తీవ్ర గాయాలు**

**వెంకంపేటలో అర్ధరాత్రి ఉద్రిక్తత- పోలీసులు అప్రమత్తం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే,సెప్టెంబర్ 14** : సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేటలో ఆదివారం రాత్రి ఇరు వర్గాల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో తండ్రి, కొడుకులు గాయపడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారిందిగత నెలలో పద్మశాలి యువజన సంఘం ఎన్నికల వేడి.. ఈఘర్షణకు దారితీసిందా ఎన్నికల సందర్భంగా ఏర్పడిన విభేదాలు ఇంకా చల్లారలేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి తాజాగా వెంకంపేటలో జరిగిన ఘర్షణకు ఆ ఎన్నికల సమయంలో ఏర్పడిన పాత కక్షలే కారణమై ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. ప్రజలు గుస గుసలు. అయితే ఈఘర్షణకు పూర్తి కారణాలు తేలియాల్సి ఉంది. పద్మశాలి యువజన సంఘం కోశాధికారి చందు ఇంటిపై కొందరు యువకులు దాడికి పాల్పడినట్లు సమాచారం. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం ముదిరి పరస్పరం కర్రలతో దాడులుఈ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో వంగరి అంబదాస్, వంగరి చందు, జగదీష్, రాజులకు తీవ్ర గాయాలయ్యాయి. అంబదాస్, చందు తలలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనపై ఇరు వర్గాలకు చెందిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎన్నికల సమయంలో మొదలైన విభేదాలు వ్యక్తిగత ఘర్షణలకు దారితీయడం పట్ల స్థానికంగా చర్చ సాగుతోంది. తాజా ఘటనతో వెంకంపేటలో మళ్లీ ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు

# ములుగు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలి

### మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి



**ములుగు జిల్లా సెప్టెంబర్14(మీడియా టుడే)** ములుగు నూతన మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జాతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి, అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ములుగు నూతన మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే ఒదుకు పలు అభివృద్ధి పనులతో రూపొందించిన ఎస్టిమేషన్ కాపీని మంత్రి సీతక్కకు అందజేశారు. మినీ ట్యాంక్‌బండ్, చిల్డ్రన్స్ పార్క్, జేసీబీ, నూతన మున్సిపాలిటీ భవనం, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, ఓపెన్ జిమ్స్, పవర్ వాగన్ వెహికల్స్, స్లీపింగ్ మిషన్స్, మోడ్రన్ గ్రేవ్‌యార్డ్ తదితర పనులకు నిధులు అవసరమని వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరారు. ములుగు పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ములుగు అభివృద్ధి అంశంపై సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, అవసరమైన నిధులు త్వరగా మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ములుగు నూతన మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# 108 అంబులెన్స్‌లో గర్భిణీ మహిళ సుఖ ప్రసవం



**చిన్నంబావి మీడియాటుడే సెప్టెంబర్ 14** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన అనురాధ(25) అనే గర్భిణీ మహిళకు సోమవారం తెల్లవారు జామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది పెద్దమారూర్ గ్రామానికి చేరుకొని అనురాధని ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువగా రావడం జరిగింది. పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ అంబులెన్స్ ను మార్గమధ్యలో ఆపి నార్మల్ డెలివరీ చేశారు. అనురాధకు పండంటి మగ బిడ్డ జన్మించాడు తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో వారిని వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న అంబులెన్స్ సిబ్బందిని మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ పైలెట్ రాఘవేంద్ర ఆశా వర్కర్ సుజాత అనురాధ కుటుంబ సభ్యులు ఎంతో అభినందించారు. లిఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ మరియు వనపర్తి జిల్లా మేనేజర్ దుర్గా ప్రసాదు అంబులెన్స్ సిబ్బందిని అభినందించడం జరిగింది.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల బలోపేతం

### సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి - ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్




**దుగ్గొండి మండలం సెప్టెంబరు 14, మీడియా టుడే.** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు కొనసాగిన వీరోచిత చారిత్రక ఘట్టమని ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అన్నారు. బానిసత్వం, నిరంకుశ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం గిర్నిబావిలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరవీరుల స్మరణార్థం మౌనం పాటించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రాజాసాహెబ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుసుంబ బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. యువత నాటి పోరాట చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. నాటి సాయుధ పోరాటాన్ని కొంతమంది మతోన్మాదులు హిందూ--ముస్లింల పోరాటంగా వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇలాంటి వక్రీకరణల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు, బుడిమె సురేందర్, గీసపాక కొమురయ్య, బత్తిని కుమారస్వామి, బుడిమె కుమారస్వామి, పేరబోయిన ఐలోని, సింగతి కిరణ్, రాయరాకుల మల్లయ్య, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడు పాషాకు ఆర్థిక సాయం అందించిన ములుగు జిల్లా BRS పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ఏటూరునాగారం సెప్టెంబర్14(మీడియా టుడే)** ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన మహమ్మద్ నన్ను పాషా కు ఇటీవల కాలు ఆపరేషన్ జరిగి కాలు తీసివేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా దీ=ూ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు వెంటనే స్పందించి వారి ఆదేశాల మేరకు దీ=ూ పార్టీ నాయకులు ఏటూరునాగారంలో బాధితుడిని పరామర్శించారు. బిఈ సందర్భంగా బాధితునికి తక్షణ ఆర్థిక సాయంగా రూ. 7,500/- నగదును అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు దీ=ూ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని నాయకులు భరోసానిచ్చారు. బిఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, స్థానిక వార్డు మెంబర్ గంప కిరణ్, వీరన్న, పెద్ద బోయిన బాలకృష్ణ, కొండాయి చిన్ని, కాళ్ల రామకృష్ణ, ఏంపెల్లి రాజు, మధు, ఎస్.కె బాబా,మరియు ఏటూరునాగారం మండల దీ=ూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పంపిణీ



ఈరోజు వినాయక చవితి సందర్భంగా నాచారం కార్తికేయ నగర్ లోనివీ ూ టెంట్ హౌస్ దగ్గర వినాయకుల మట్టి విగ్రహాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ మేడల మల్లికార్జున గౌడ్ గారు ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టేకులపల్లి రామచందర్ మంగోల్ శివకుమార్ హరి ప్రసాద్ గొల్లూరి ప్రభాకర్ మనోజ పులి స్వామి భరత్ కుమార్ సాయి విశేష్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్ కలిసిన చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు పారెల్లి మహేష్



**చిలుకూరు:- సెప్టెంబర్ 14 (మీడియా టుడే)** గిరిజన సమస్యలపై ప్రత్యేక చొరవక్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ స్థాయి రాజ్యాంగ సంస్థల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో రాజకీయ పార్టీల స్థానిక నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలోనే, తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు నేతృత్వంలో చిలుకూరు మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్, చందా విజయ్, భూక్య రవి నాయక్ ,కోదాడ గ్రామీణ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు ఆధ్వర్యంలోని నాయకత్వం.. న్యూఢిల్లీలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) గౌరవ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నీ ప్రత్యేకంగా కలుసుకున్నారు. చిలుకూరు మండలంలోని అనేక గిరిజన తండాలు ఇప్పటికీ కొన్ని ప్రాథమిక మరియు భూసంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి. పోడు భూముల పట్టాల పంపిణీలో జరుగుతున్న ఆలస్యం, గిరిజన సంక్షేమ పథకాలు అర్హులకు చేరకపోవడం, మరియు స్థానిక గిరిజనుల హక్కుల ఉల్లంఘన వంటి అంశాలను జాతీయ స్థాయికి చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్న మండల బీజేపీ పార్టీ ఈ సమస్యలన్నీటిపై సమగ్రంగా వినతి పత్రం అందజేసిందిరాజకీయాలకతీతంగా గిరిజన సోదరుల సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు పారెల్లి మహేష్ కలిసి వారికి వినతిపత్రం అందజేశారు మరియు వారి బృందం చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి వారి చొరవతో చిలుకూరు మండలంలోని తండాల ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు

## వినాయకుడికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

### హాజరైన ఆయా శాఖల జిల్లా అధికారులు



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 14** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మట్టి వినాయకుడి విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకుడికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, శ్రీకాంత్, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీవైఎస్ఓ రాందాస్, వేములవాడ తహసీల్దార్ జయంత్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గణపయ్యకు తొలి పూజలు

**- సర్పంచ్ హల్దే విజయ్, ఉపసర్పంచ్ గజానంద్ ఆధ్వర్యంలో తొలి పూజలు**



**భైంసా సెప్టెంబర్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భైంసా మండలం కుంభి గ్రామంలో వినాయకుడిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపించారు. గ్రామంలోని భక్తులు, యువత ఆధ్వర్యంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ హల్దే విజయ్, ఉపసర్పంచ్ గజానంద్ కలిసి వినాయకుడికి తొలి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు

**మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



సకల విఘ్నాలుతొలగించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై మెండుగా ఉండాలని పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతినీ పూజించాలని ప్రతి ఒక్కరూ ఆదిశగా ఆలోచించాలని మండల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వినాయక చవితిని పురస్కరించుకొని ఎర్రుపాలెం మండలంలోని వివిధ గ్రామాలలో కొలువైన గణనాధునికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరునికి పంచామృతాలు, నవకలశ అభిషేకాలు, గణపతి హోమం, వివిధ పత్రి పుష్పాలతో విశేష పూజలు చేశారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్ళు,పాయసం, పులిహోర ,దద్దోజనం, బెల్లం, పొంగలి, సున్నుండలు భక్తులు నైవేద్యంగా సమర్పించారు. పర్యావరణాన్ని కాపాడుదామని మట్టి గణపతులను పూజిద్దామని నినాదిస్తూ వైభవోపేతంగా మండపాలు తీర్చిదిద్దిచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 400 ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ

**ప్రజా సేవే నా లక్ష్యం, ప్రజలు, యువతే నా బలం.**

**పిల్లుట్ల రఘు కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ**



**సూర్యాపేట / హుజుర్ నగర్, సెప్టెంబర్ 14. మీడియా టుడే :**

తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ కుడిభుజం, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆశీస్సులతో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కంటెస్టెంట్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 400 వినాయక విగ్రహాలను రెండు రోజుల పాటు ఉచితంగా పంపిణీ చేశాము. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ..గత ఆరు సంవత్సరాలుగా హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడో స్థానంలో నిలిచాను. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు, ముఖ్యంగా యువతకు అండగా ఉండాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాను. అని తెలిపారు. యువతకు అండగా నిలవాలనే ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహించామని, ఇందులో భాగంగా దాదాపు నాలుగోసారి 400 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాల బిడ్డలకు వివాహాలకు "మేనమామ పెళ్లికానుక" గా ఉచిత కిట్లు అందించడంతో పాటు, ఆపదలో ఉన్న కుటుంబాలకు, మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచామని తెలిపారు.గత ఆరు సంవత్సరాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 30 దేవాలయాలకు సహకారం అందించామని, అనేక గ్రామాల్లో బొడ్రాయి కార్యక్రమాలకు అండగా నిలిచామని పేర్కొన్నారు.కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ సేవ చేయడమే తన లక్ష్యమని పిల్లుట్ల రఘు తెలిపారు. అదేవిధంగా నియోజక వర్గం నుంచి సుమారు 2,000 మంది యువతను హైదరాబాద్ లో కోచింగ్ అందించే కార్యక్రమానికి సహకరించామని తెలిపారు.వినాయకుడి ఆశీస్సులతో హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నా వంతు సహాయంగా ఈ ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాను. ప్రజలకు, యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు. కార్యక్రమానికి భారీ స్పందనఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అడ్వకేట్లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు, యువజన నాయకులు, గ్రామ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణేష్ చతుర్థి పండగను ప్రజలందరూ పండగను ఆనందంగా ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకోవాలని కోరుకుంటున్న చిలుకూరు మండల ఎస్సై బండి మోహన్ బాబు

**చిలుకూరు:- సెప్టెంబర్ 14 (మీడియా టుడే)**

గణేష్ నవరాత్రుల సందర్భంగా చిలుకూరు మండలాల్లోని అన్ని గ్రామాలలో యువతకి మరియు గణేష్ ఉత్సవ కమిటీ యువకులకు పోలీస్ వారి సలహాలు మరియు సూచనలు. నవరాత్రులు జరిగిన అన్ని రోజులు ప్రతి ఒక్క ఆర్గనైజర్ బాధ్యతాయుతమైనటువంటి వ్యక్తులుగా ఉండి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలియపరిచారు శాంతి భద్రతల విషయంలో తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు ఎటువంటి గొడవలకు ఎటువంటి అనర్ధాలకు దారి తీయకుండా అందరూ మంచి ఆరోగ్యకరమైనటువంటి పండగ వాతావరణాన్ని కల్పించాలని చెప్పారు సురక్షితమైన నిమజ్జనం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ గణేష్ మండపంలోని లడ్డు మరియు అఖండ దీపం వద్ద తగు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలి నిమజ్జనం రోజున భక్తిశ్రద్ధలతో కూడిన యాత్ర చేయండి మండపాల వద్ద ఆర్గనైజర్స్ తప్పకుండా అందుబాటులో ఉండాలి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పండగ వాతావరణాన్ని జరుపుకోగలరు నిమజ్జన యాత్రలో దారి వెంట విద్యుత్ తీగలనా



చూసుకొని జాగ్రత్తగా యాత్రను కొనసాగించగలరు రోడ్లపై అనాధికారిక మండపాలు ఏర్పాటు చేయకూడదు 5 అడుగులు ఆ ఎత్తు గల విగ్రహ ప్రతిష్టకు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి పొందగలరు ప్రతి మండపం మరియు ఆర్గనైజర్స్ యొక్క వివరాలు ఆన్లైన్లో లింకు ద్వారా నమోదు చేసుకోగలరు అత్యవసర పరిస్థితుల్లో 112 కు డయల్ చేయగలరు లేదా అందుబాటులో ఉంటే పోలీస్ స్టేషన్ ని సంప్రదించగలరు అని మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యువ౨లకు మరియు గణేష్ ఆర్గనైజేషన్ కమిటీలకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది

# శ్రీశైలం 98 జీవో నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి

**-సీఎం హామీని అమలు చేయాలి -2 వేల మంది ఎదురుచూపులు.. 182 మందికే ఉద్యోగాలు**

**మంత్రి జూపల్లి చొరవ తీసుకుని సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్వాసితుల డిమాండ్!**

**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 14**



చిన్నంబావి: శ్రీశైలం 98 జీవో నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని నిర్వాసితులు ప్రభుత్వాన్ని కోరారు. చిన్నంబావి మండల కేంద్రంలో సోమవారం 98 జీవో నిర్వాసితుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల ప్రతినిధి డాగోజిరావు మాట్లాడుతూ.. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 182 మందికి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. చిన్నంబావి హంద్రీ చెట్టు కింద నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని, 1986లో దీనికి క్యాబినెట్ ఆమోదం లభించిం దన్నారు. అయితే ఇప్పటివరకు 182 మందికి మాత్రమేఉద్యోగాలు భించాయని.. మరో సుమారు 2 వేల మంది ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జటప్రోల్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి 98 జీవో నిర్వాసితులందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీని అమలు చేసి నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 98 జీవో నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం కల్పించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**ఏళ్ల తరబడి ఎదురుచూపులేనా!**

182 ఉద్యోగాలతో సరిపెట్టొద్దు.. మిగిలిన సుమారు 2 వేల మంది కుటుంబాలకు న్యాయం చేయాలని నిర్వాసితులడిమాండ్. ఈ కార్యక్రమంలో డాగోజిరావు. రాఘవేంద్రశెట్టి, మంచాలకట్ట బాలయ్య, హుస్సేన్ నాయుడు, రంగస్వామి, నటరాజ్, జాంగీర్, షబ్బీర్‌అలీ, మహబూబ్, ఉత్తరన్నగౌడ్, నరసింహ, మేకల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య. రాముడు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు చదువే మంచి భవిష్యత్: కిచ్చెన్న లక్ష్మారెడ్డి

**LEAD India కార్యక్రమం ద్వారా 2 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ**

**SC, ST, బీజ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి: KLR**

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అవసరం**

**మహేశ్వరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ తరగతులు**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 14 న్యూస్**

భవిష్యత్ తరాలకు మంచి విద్య, విజ్ఞానం అందించడంతో పాటు సమాజం, తల్లిదండ్రుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించే బాధ్యత గురువులపై ఉందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు ౹ాజూాణ ×అ౹ఖు కార్యక్రమం ద్వారా నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ౹ాజూాణ ×అ౹ఖు కోఆర్డినేటర్ రంజిత్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ అందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే మంచి విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. విద్య ద్వారానే విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు.

**అనుకుంటే ఏదైనా సాధించగలరు**

విద్యార్థులు చిన్న వయసు నుంచే గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కష్టపడాలని లక్ష్మారెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతను ప్రోత్సహిస్తూ వారి లక్ష్యాలపై దృష్టి పెట్టేలా తీర్చిదిద్దాలని కోరారు.

**ఉద్యోగాలు వెతికేవారిగా కాదు.. ఉద్యోగాలు సృష్టించేవారిగా ఎదగాలి**

నేటి యువత ఉద్యోగాల కోసం వెతుక్కునే స్థాయి నుంచి ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలని ఖూ= ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రాకెట్‌ను రూపొందించిన స్కైరూట్ సంస్థలో 30 ఏళ్ల లోపు యువత కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను ఖూ= ట్రస్ట్ ద్వారా



LEAD India కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తూ వారి భవిష్యత్‌కు తోడ్పడుతున్నట్లు తెలిపారు. ప్రజాసేవతో పాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడం, ఖూ= ట్రస్ట్ సేవా కార్యక్రమాలను జీవితాంతం కొనసాగిస్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# ఆమార ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 14):**

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గంధం స్వామి డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రచురించనున్నట్లు చెబుతున్న వివాదాస్పద పుస్తకాన్ని నిలుపుదల చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట పోలీసులు స్టేషన్ లో కేసు నమోదు చేయాలని సోమవారం పోలీసులను కోరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంధం స్వామి మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలు,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం. అటువంటి మహనీయుడిని అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆయనను కల్పిత నాయకుడు గా చిత్రీకరిస్తూ పుస్తకం ప్రచురించేందుకు ప్రయత్నిం చడం తీవ్రంగా అభ్యంతరకరమైన విషయమని అన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకిష్టయ్య మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల ప్రజల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు, భారత రాజ్యాంగ విలువలను అవమానించేలా మరియు సామాజిక సామరస్యానికి భంగం



కలిగించేలా ఉందని సంబంధిత వ్యక్తి అమర ప్రసాద్ అనే వ్యక్తిని చట్టపరంగా చర్యలు తీసుకొని దేశద్రోహం కేసు నమోదు చేయాలని మరియు పుస్తక ప్రచురణ వ్యాప్తిని నిలుపుదల చేసి, బాధ్యులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలనిఅన్నారు. ఈ సందర్భంగా పాత్కుల శ్రీశైలం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవాన్ని,భారత రాజ్యాంగ ప్రతిష్ఠను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం స్వామి. రాష్ట్ర కార్యదర్శి బాల కిష్టయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బీసీ సంఘం నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్, మైనార్టీ సంఘం నాయకులు మహబూబ్ అలీ, విజయ మోహన్, శ్రీను నాయక్, బిసమల ఆనంద్, విష్ణు, సమతా సైనిక్ దళ్ అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు వెంకటనారాయణ, మండలల అధ్యక్షులు చెన్నయ్య, లక్ష్మయ్య,రాజమౌళి, నాయకులు శ్రీనివాసు,తగిలి శ్రీధర్, అంకాలు మరియు అరుణ్ కార్తీక్, తదితరులు పాల్గొని హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని అచ్చంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో గణేష్ చతుర్థి వర్షాలు సమృద్ధిగా కురవాలని గణనాధుని పర్వదిన పూజా కార్యక్రమం.

**మీడియా టుడే ఖమ్మం:**

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు దంపతులు, సహాయ కార్యదర్శి బాద రమేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు, సెంట్రల్ ఈసీ సభ్యులు మాటేటి కిరణ్ కుమార్, రాయపూడి




రవికుమార్, పోట్ల రామనాథం, వంగవీటి హరీష్ కుమార్, దిగుమతి శాఖ అధ్యక్షులు వద్దే వెంకటేశ్వర్లు, జనరల్ కార్యవర్గ సభ్యులు సారిక పాపారావు, మల్లెల అప్పారావు, సభ్యులు పెద్దలు కైలాసపు వేణుగోపాల్, కెలోత్ శివ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛాంబర్ ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ గణేష్ చతుర్థి వర్షాలు విస్తారంగా కురవాలని రైతుల కళ్ళలో సంతోషాలు చూడాలని, వ్యాపార అభివృద్ధి జరగాలని గణపతి స్వామిని ప్రార్థించామన్నారు.

# మట్టి గణపతుల పంపిణీ చేసిన రామకోటి రామరాజు దంపతుల

### 22 ఏళ్లుగా మట్టి గణపతుల తయారీ భక్తులకు ఉచితంగా పంపిణీ




**గజ్వేల్ సెప్టెంబర్ 14మీడియా టూ డే**

వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి జీవరాశులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ రామకోటి కార్యాలయంలో భక్తులకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. రామకోటి రామరాజు దంపతులు.గత 22 సంవత్సరాలుగా స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి భక్తులకు అందిస్తున్నామని తెలిపారు.గత వారం రోజులుగా కుటుంబ సభ్యులంతా కలిసి భక్తిశ్రద్ధలతో మట్టి గణపతులను తయారు చేయడం ఎంతో ఆనందంగా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.రామకోటి కార్యాలయంలో వందలాది మంది భక్తులకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

# గొల్లగూడెంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## తీర్థప్రసాదాలు స్వీకరించిన ఎస్ఐ మధు ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం, మీడియా టుడే;-**

ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా గొల్లగూడెం ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ములకలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ (ఎ×) శ్రీ మధు ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.మండపానికి చేరుకున్న ఎస్ఐ గారికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ గారు గణనాథుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

**కమిటీకి ఎస్ఐ గారి సూచనలు, జాగ్రత్తలు:**

ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ గారు గొల్లగూడెం వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా పరమైన జాగ్రత్తలు, రాత్రి వేళల్లో అప్రమత్తత, మరియు నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కమిటీకి పలు కీలక సూచనలు తెలియజేశారు.ఘనంగా ఆహ్వానించిన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ఎస్ఐ గారిని మరియు ఇతర అతిథులను కమిటీ సభ్యులు ఎంతో గౌరవంగా ఆహ్వానించారు. అలా ఆహ్వానించిన వారిలో ప్రముఖులు:శ్రీ నరాటి రమేష్ గారుశ్రీ భాను గారు (భారత్ పెట్రోల్ బంక్శ్రీ వీరు నాయక్ గారు (వార్డ్ నెంబర్)లిశ్రీ భాస్కర్ని అయ్యప్ప రాజు ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ ప్రజలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి : సర్పంచి దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం సెప్టెంబర్ 14(మీడియా టుడే)-:**

విజయాలను అందించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.సోమవారం మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. నడిగూడెంలో వడ్డెర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించినపూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో విలసిల్లాలని గ్రామంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనమందరం గణనాథునికి ప్రత్యేక పూజలు చేయాలని కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని భక్తులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.పూజలో పల్లపు నాగేశ్వరరావు దంపతులు,గుంజ తిరుమలేష్ దంపతులు పీటల పై కూర్చుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వడ్డెర యువజన సంఘం సభ్యులు పల్లపు శ్రీనివాస్,దేవరంగుల వీరన్న,గుంజా వెంకన్న, పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల నాగభూషణం, పల్లపు తిరుమలేష్,పల్లపు గురుస్వామి,పల్లపు గోపాల్, మహిళ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశం కోదాడ మెగా జాబ్ మేళా

### యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ



కోదాడ సెప్టెంబర్ 14 (మీడియా టుడే-:)

కోదాడలో 19వ తారీఖు నాడు నిర్వహించే మెగా జాబు మేళను సద్వినియోగం చేసుకోవాలి కోదాడ ఎమ్మెల్యే ప్రజా నాయకురాలు ఉత్తం పద్మావతి చైర్మన్గా గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి చలువతో దాదాపు 300 కంపెనీలు అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి సిసిరెడ్డి కాన్వెంట్ నందు 19వ తారీఖు నాడు నిర్వహించబోయే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆశావహులు ఆన్లైన్ నందు రిజిస్టర్ చేసుకుని 19 వ తారీఖు నాడు ఇంటర్వ్యూలు అటెండ్ కావాలని ఉద్యోగం కోసం కంపెనీల చుట్టూ తిరిగే పరిస్థితి నుండి కంపెనీలనే నిరుద్యోగుల వరకు తీసుకొస్తున్నటువంటి పద్మావతి రెడ్డి ఉత్తమకుమార్ రెడ్డి కృషి అభినందనీయమని వారు ఈ ప్రాంత ప్రజల పాలిట ఆపద్బాంధవులు గా చరిత్రలో నిలిచిపోతారని స్కిల్ ఉండి ఎలా ఉద్యోగం సంపాదించాలో అర్థం కాని యువకులకు వారి చెంతకి కంపెనీలు రావడం చరిత్రలో అద్భుతమైనదని గత సంవత్సరం హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు దొరికాయని 19వ తారీఖు నాడు నిర్వహించబోయే మెగా జాబ్ మేళా నందు కూడా కొన్ని వేల మందికి అవకాశాలు దొరుకుతాయని ఈ ప్రాంత ప్రజల విద్యార్థుల తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం చూడ్డానికి కంకణబద్ధులై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా ఏర్పాట్లు చేస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి గారికి ఉత్తం పద్మావతి గారికి యావత్ కోదాడ నియోజకవర్గ ప్రజల తరపున సూర్యాపేట జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం కాసాని శివ ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు

# బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి రోడ్డు పరిస్థితి అధ్వానం!

**బండారుపల్లిలో తాత్కాలిక మట్టి రోడ్డుతో వాహనదారుల అవస్థలు**

**భారీ వర్షాలకు గుంతలమయం -బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు తప్పని తిప్పలు -- పట్టించుకోని అధికారులు..**

**శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రజల డిమాండ్**


**ములుగు జిల్లా సెప్టెంబర్14(మీడియా టుడే)**

ములుగు జిల్లా కేంద్రం నుంచి బుద్ధారం మీదుగా పరకాల, భూపాలపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని బండారుపల్లి వద్ద రాలవాగు బ్రిడ్జి పనులు పూర్తయినప్పటికీ, బ్రిడ్జికి అనుసంధానంగా రహదారి నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి పనులు పూర్తయిన అనంతరం రహదారిపై తాత్కాలికంగా మట్టి రోడ్డు వేయడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాలకు గుంతలమయంగా మారిన రహదారిబం డారుపల్లి గ్రామం వద్ద రాలవాగు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ, బ్రిడ్జికి ఇరువైపులా ప్రధాన రహదారిని పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో మట్టి రోడ్డుపైనే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్డు బురదమయంగా మారడంతో పాటు పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రహదారిపై వేసిన కంకర, మట్టి కొట్టుకుపోవడంతో ప్రయాణానికి మరింత ఇబ్బందికరంగా మారింది.బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు తప్పని తిప్పలుఈ రహదారి మీదుగా ప్రతిరోజూ బస్సులు, ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుం టాయి. అయితే రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి వస్తోంది. పెద్ద వాహనాలు, బస్సులు, ఆటోలు ఎదురెదురుగా వెళ్లే సమయంలో రహదారి ఇరుకుగా మారి వాహనాలు పక్కకు తప్పించుకోవడం కష్టంగా మారుతోంది .ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడకుండా జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గుంతల్లో నీరు నిలిచి ఉండటంతో వాటి లోతు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని వాపోతున్నారు. పట్టించుకోని అధికారులు.. ప్రజల్లో ఆగ్రహంప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. బండారుపల్లి, బుద్ధారం పరిసర గ్రామాల ప్రజలతో పాటు పరకాల, భూపాలపల్లి వైపు వెళ్లే వాహనదారులకు ఈ రహదారి ఎంతో కీలకంగా ఉంది. ఇలాంటి రహదారి అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే రహదారి నిర్మాణం కూడా పూర్తి చేసి ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కావని వాహనదారులు అంటున్నారు. తాత్కాలిక మట్టి రోడ్డుపైనే రాకపోకలు సాగుతుండటంతో వాహనాల టైర్లు జారిపడే ప్రమాదం ఉందని, ముఖ్యంగా



వర్షాకాలంలో ప్రయాణం ప్రాణాలతో చెలగాటంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలిబండారుపల్లి రాలవాగు బ్రిడ్జి వద్ద రహదారి పరిస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి, ప్రయాణానికి అనుకూలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా బ్రిడ్జికి అనుసంధానంగా శాశ్వత రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు, వాహనదారుల భద్రతకు ముప్పు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారి నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బండారుపల్లి రహదారి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలు ఆందోళనకు దిగే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# నేషనల్ వర్కర్స్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా ఈ-శ్రమ్ కార్డుల పంపిణీ



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 14. మీడియా టుడే :**

నేషనల్ వర్కర్స్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన హుజూర్‌నగర్‌లోని పద్మశాలి భవన్‌లో ఈ-శ్రమ్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందిగా కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాడ పద్మావతి రెడ్డి ని రాష్ట్ర ఐ ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ నాయుడు తో పాటు స్టాలిన్, వెంకటరమణ, పాలెం సాయికుమార్, పారేపల్లి నాగరాజు, రాజేష్ తదితరులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి నలమాడ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల్లోని అర్హత కలిగిన ప్రతి పేద కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బి ఓ సి (దీబఅశ్రీ౦ఐఅస్త్ర ఖఅస కోస్ట్రవతీ జశీఅర్‌తీబషీఅశీఅ ఔశీతీ౯వతీం) సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ-శ్రమ్ కార్డులు, ఇన్సూరెన్స్ మరియు ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి చేరేలా కార్యకర్తలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, అర్హత ఉన్న ఒక్క కార్మికుడు కూడా సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా చూడాలని ఆమె సూచించారు. కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. నేషనల్ వర్కర్స్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడంతో పాటు, వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది. కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ బాధ్యత, వారి హక్కులను సాధించిపెట్టడం -- మనందరి బాధ్యత అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పాటించాలి

**గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**సర్పంచ్ వేమూరి సత్యనారాయణ.**

**మునగాల సెప్టెంబర్ 14 (మీడియా టుడే-:)**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో. శ్రీ రామ కాలనీ. ( ఇందిరమ్మ బీసీ కాలనీ) లో. శ్రీ రామ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో. ఏర్పాటు చేసిన. గణేష్ మండపం వద్ద. గణేష్ విగ్రహానికి. . గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో .భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని. గ్రామంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని. .. ముందస్తుగా పోలీసు వారి పర్మిషన్ తీసుకొని.. వారి సలహాలు సూచనలు పాటించాలని.. గణేష్ మండపాల వద్ద. ఎలాంటి అశ్లీలత పాటలు లేకుండా సాంప్రదాయ. భక్తి గీతాలతో భజనలతో. కోలాటాలతో. ఆరాధించాలని. ఆ గణనాథుడు దీవెనలు ఆశీర్వాదాలతో. ప్రజలంతా సుఖశాంతులతో. అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో. పాడిపంటలతో .. భోగభాగ్యాలతో సంపూర్ణ ఆయిష్షుతో వర్ధిల్లాలని. ఆ భగవంతున్ని . ప్రార్థించినట్లు. తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్. గణేష్ నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యులు. దాసోజు రామక్రిష్ణ. కేశబోయిన నాగరాజు. కె.రామక్రిష్ణ . వెంకటేష్. మణి బ్రహ్మ చారి. బుద్ది కోటయ్య. వెంకటేష్ . యాదగిరి. సాయి కృపాకర్ . బిక్షం. రాం బిక్షం. గిరి .గోపయ్య గురవయ్య. వీరబాబు. దనూష్ సాయి. మదు. పార్థు జితేంద్ర .. భార్గవ సాయి. ఇమ్రాన్. అజయ్. మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):**
నర్సంపేట వాసవి కళ్యాణ మండపం ఆవరణలో వాసవి యువజన సంఘం, ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా గణపతి నవరాత్రుల ఉత్సవములు ప్రారంభమయ్యాయి. ఉదయం భక్తులకు మట్టి గణపతి లను పంపిణీ చేయగా, మధ్యాహ్నం మూడు గంటలకు వేద పండితులు అయినవోలు కృష్ణమూర్తి వేదమంత్రాలతో యువజన సంఘ అధ్యక్షులు శ్రీరామ్ కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాత శ్యామ్ , మల్యాల ప్రవీణ్, శింగిరికొండ మాధవ శంకర్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, చకిలం కృష్ణమూర్తి, గరైపల్లి శ్రీను, రాయపూడి హరికృష్ణ, అనంతల రాంనారాయణ, పాలడుగుల పూర్ణచందర్, దొడ్డ రవీందర్, గంధం సంతోష్ మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వాసవి ఫ్రెండ్ సర్కిల్ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు.

## నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల జోష్ ఘనంగా సంబరాలు!

**ముఖ్య నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే నివాస ఆవరణలో కేక్ కట్ చేసిన రాష్ట్ర యువ నాయకులు లోకేష్ రెడ్డి**

**చంద్రశేఖర్ రెడ్డి గారికి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నేత అబ్దుల్ రహీం మరియు పార్టీ ముఖ్య నేతలు**




**నారాయణఖేడ్:**
నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే నివాస ఆవరణలో ముఖ్య నాయకుల సమక్షంలో అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వెళ్లిన నేపథ్యంలో.. నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసానికి తరలివచ్చి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు లోకేష్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ చేరిన నాయకులు, కార్యకర్తలు ఎంతో సంతోషంగా ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ, చంద్రశేఖర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో అందరి సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ అత్యంత పటిష్టంగా మరియు బలోపేతంగా ఎదుగుతోందని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, అందరితో ఆత్మీయ బంధాన్ని పంచుకునే చంద్రశేఖర్ రెడ్డి గారికి భగవంతుడు నిండైన ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ మరింత ప్రగతి పథంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ రాజు, ఉమ్మడి మానూర్ మండల పి.ఎ.సి.ఎస్ (గూజా) వైస్ చైర్మన్ అంజిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ముంతాజ్, మాజీ సర్పంచ్ సంజీవ్ కుమార్ పటేల్, కంగ్టి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మేత్రి దావీద్, పార్టీ ముఖ్య నాయకులు శ్రీకాంత్, భీమ్రావు, అర్జున్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 14, ( మీడియా టుడే):**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం తిరుమలలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

# మల్లంపల్లిలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**- ఇష్టారాజ్యంగా బెల్ట్‌షాపులు - గుడుంబా విక్రయాలపై ఆరోపణలు**

**- యువత మద్యానికి బానిసవుతున్నారంటూ ఆందోళన**

**- చర్యలు తీసుకోవాలని డిమాండ్ - ఎక్సైజ్ నిఘా పెంచాలని గ్రామస్తుల డిమాండ్**




**మల్లంపల్లి: సెప్టెంబర్ 14 (మీడియా టుడే)**
మల్లంపల్లి మండలంలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అనుమతులు లేని బెల్ట్‌షాపులు కొన్ని ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయని, గుడుంబా విక్రయాలు కూడా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో మద్యం అందుబాటుపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఎక్కడ చూసినా అందుబాటులో మద్యం**
అధికారికంగా అనుమతి పొందిన మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ,పరిధికి మించి పదుల సంఖ్యలో మండల కేంద్రంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా బెల్ట్‌షాపుల పేరుతో అనధికారికంగా మద్యం విక్రయించడంతో పాటు అధిక ధరలు వాసులు చేస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఐనప్పటికి బెల్ట్ షాపులతో పాటు అధిక వసూళ్లపై వస్తున్నా ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

**గుడుంబా విక్రయాలపైనా ఆరోపణలు**
మరికొన్ని ప్రాంతాల్లో గుడుంబా తయారీ,విక్రయాలుజరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తు_న్నాయి. గుడుంబా విక్రయాలు నిజంగా జరుగుతున్నా యా? వాటి వెనుక ఎవరున్నారు?అనే అంశాలపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

**యువతపై తీవ్ర మద్యం ప్రభావం**
మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే మద్యానికి అలవాటు పడే పరిస్థితులు ఏర్పడితే కుటుంబాలు,గ్రామీణ సమాజంపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు.

**అధికారుల నిఘా ఎక్కడ?**
అనధికారిక మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు .బెల్ట్‌షాపులు,గుడుంబా విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి -- ఎండీ రంజాన్**
మల్లంపల్లి మండలంలో మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని ఎండీ రంజాన్ కోరారు. బెల్ట్‌షాపులు,గుడుంబా విక్రయాలపై వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యువతపై మద్యం ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎండీ రంజాన్ విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్‌కు ఉప సర్పంచ్.. సహకారమా? సంకటమా?

**గ్రామ పాలనలో సమన్వయమే కీలకం.. ఆధిపత్య పోరుతో అభివృద్ధికి ఆటంకం**

**అధికారాలపై అపోహలు.. రాజకీయ విభేదాలు.. వ్యక్తిగత ఆధిపత్యంతో పంచాయతీల్లో అంతర్గత పోరు**

**ప్రజలకు కావాల్సింది పదవుల పోటీ కాదు.. సమస్యలకు పరిష్కారం!**




మల్లంపల్లి, సెప్టెంబర్ 14:( మీడియా టుడే)
గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరూ కీలక పాత్ర పోషించాల్సిన ప్రజాప్రతినిధులు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ వంటి అనేక అంశాల్లో ఇద్దరి మధ్య సమన్వయం ఉంటేనే పాలన సజావుగా సాగుతుంది. అయితే కొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య నెలకొంటున్న విభేదాలు గ్రామ పాలనకు సంకటంగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సమన్వయం ఉండాల్సిన చోట ఆధిపత్య పోరు ఎందుకు?**
ప్రజలు తమ ఓట్లతో ఎన్నుకున్న సర్పంచ్ గ్రామ పంచాయతీకి నాయకత్వం వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. అదే సమయంలో ఉప సర్పంచ్ కూడా పంచాయతీ వ్యవహారాల్లో తనకు చట్టపరంగా ఉన్న బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇద్దరూ కలిసి పనిచేస్తే గ్రామానికి మేలు జరుగుతుంది. కానీ రాజకీయ విభేదాలు, వ్యక్తిగత అభిప్రాయ భేదాలు, వర్గ రాజకీయాలు, ఆధిపత్య ధోరణులు పంచాయతీ పాలనలోకి ప్రవేశిస్తే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. కొన్ని చోట్ల సర్పంచ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఉప సర్పంచ్ ప్రశ్నించడం.. మరికొన్ని చోట్ల ఉప సర్పంచ్ సూచనలను సర్పంచ్ పట్టించుకోకపోవడం వంటి పరిణామాలు వివాదాలకు దారితీస్తున్నాయి. ఫలితంగా ప్రజా సమస్యల పరిష్కారం కంటే ఎవరి మాట పైచేయి సాధించాలన్న అంశమే ప్రధానంగా మారుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

**అధికారాలపై అపోహలే అసలు సమస్యా?**
ఉప సర్పంచ్ పదవికి ఉన్న అధికారాలు, బాధ్యతలపై కొందరిలో స్పష్టత లేకపోవడం కూడా వివాదాలకు కారణమవుతోందనేఅభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. ఉప సర్పంచ్ పదవిని సర్పంచ్‌కు సమానమైన అధికార పదవిగా భావించడం, పంచాయతీ ప్రతి నిర్ణయంలో జోక్యం చేసుకోవడం, సిబ్బందిపై ప్రత్యక్ష ప్రభావం చూపే ప్రయత్నాలు చేయడం వంటి అంశాలు వివాదాలకు దారితీసే అవకాశం ఉంది. మరోవైపు ఉప సర్పంచ్ కూడా ప్రజల ద్వారా ఎన్నికైన ప్రతినిధేనన్న విషయాన్ని సర్పంచ్ గుర్తించాల్సిన అవసరం ఉంది. ఉప సర్పంచ్‌ను పూర్తిగా పక్కన పెట్టడం, పంచాయతీ వ్యవహారాల్లో భాగస్వామ్యం కల్పించకపోవడం కూడా సమస్యలను మరింత పెంచుతుంది. అందువల్ల ఇరువురూ తమ పరిధి, బాధ్యతలను తెలుసుకుని పరస్పర గౌరవంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

**చిన్న సమస్య.. పెద్ద వివాదంగా!**
గ్రామాల్లో తాగునీటి సమస్య, పారిశుధ్యం, చెత్త సేకరణ, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, కాలువల శుభ్రత, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ వంటి అనేక సమస్యలు నిత్యం ఎదురవుతుంటాయి. వీటిని పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఉంటే చివరికి నష్టపోయేది గ్రామ ప్రజలే. ఒక సమస్యపై సర్పంచ్ ఒక నిర్ణయం తీసుకుంటే ఉప సర్పంచ్ వ్యతిరేకించడం.. ఉప సర్పంచ్ ఒక ప్రతిపాదన చేస్తే సర్పంచ్ పట్టించుకోకపోవడం వంటి పరిస్థితులు కొనసాగితే పంచాయతీ సమావేశాలు కూడా రాజకీయ వేదికలుగా మారే ప్రమాదం ఉంది. సమస్యల పరిష్కారం కోసం జరిగే చర్చలు వ్యక్తిగత విమర్శలకు దారితీస్తే పాలన మరింత సంక్లిష్టమవుతుంది.

**సిబ్బందికి కూడా ఇబ్బందులే..**
సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య విభేదాలు పెరిగితే దాని ప్రభావం పంచాయతీ సిబ్బందిపైనా పడుతుంది. ఒకవైపు సర్పంచ్ ఆదేశాలు, మరోవైపు ఉప సర్పంచ్ సూచనలు రావడంతో ఎవరి ఆదేశాలను పాటించాలనే విషయంలో సిబ్బంది అయోమయానికి గురయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది నిబంధనల ప్రకారం పనిచేయాల్సి ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లు పెరిగితే పరిపాలనా వ్యవస్థపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన యంత్రాంగంఅంతర్గత రాజకీయ వివాదాల్లో చిక్కుకోవడం గ్రామ అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగకరం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**రాజకీయాలు గ్రామ గడప దాటకూడదా?**
ఎన్నికల సమయంలో రాజకీయ పోటీ సహజమే. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామ అభివృద్ధి విషయంలోప్రజాప్రతినిధులు ఒక్కటిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. సర్పంచ్ ఒక రాజకీయ వర్గానికి, ఉప సర్పంచ్ మరో వర్గానికి చెందినా గ్రామ సమస్యల విషయంలో మాత్రం ఇద్దరి లక్ష్యం ఒక్కటే కావాలి. ఎవరి వర్గం బలమైనది? ఎవరి మాట నెగ్గింది? ఎవరి ఆధిపత్యం కొనసాగుతోంది? అనే ప్రశ్నల కంటే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించబడిందా? రహదారి బాగుపడిందా? పారిశుధ్యం మెరుగుపడిందా? వీధి దీపాలు వెలుగుతున్నాయా? ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అనే ప్రశ్నలే ముఖ్యమని గ్రామస్థులు అంటున్నారు.

**సర్పంచ్ ముందుండాలి.. ఉప సర్పంచ్ తోడుండాలి!**
గ్రామ పాలనలో సర్పంచ్ నాయకత్వం వహించడంతో పాటు ఉప సర్పంచ్ సహకారం అందిస్తే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయి. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించవచ్చు. సర్పంచ్ తన అధికారాలను చట్టపరమైన పరిధిలో వినియోగిస్తూ ఉప సర్పంచ్ సూచనలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. ఉప సర్పంచ్ కూడా తన బాధ్యతలను గుర్తించి ప్రతి అంశాన్ని వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయంగా చూడకుండా గ్రామ ప్రయోజనాల కోణంలో వ్యవహరించాలి.

**ఆధిపత్యం కోసం కాదు.. అభివృద్ధి కోసం పదవులు!**
సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు ప్రజలకు సేవ చేయడానికి లభించిన అవకాశాలు మాత్రమే. అవి వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకోవడానికి, వర్గ రాజకీయాలను బలోపేతం చేసుకోవడానికి ఉపయోగపడకూడదు. గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. వారి మధ్య జరిగే అంతర్గత పోరు చూసేందుకు కాదు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే సర్పంచ్, ఉప సర్పంచ్ ఇద్దరూ వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టాలి. పంచాయతీ చట్టం, ప్రభుత్వ నిబంధనలు, తమకు ఉన్న అధికారాలు, బాధ్యతలను పూర్తిగా తెలుసుకుని వ్యవహరించాలి. అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల సూచనలు తీసుకుంటూ వివాదాలకు తావులేకుండా ముందుకు సాగాలి.

# మట్టి వినాయకుల పంపిణీ పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**15 ఏళ్లుగా కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవా కార్యక్రమం**




**నారాయణఖేడ్:** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేసి, పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. అందువల్ల మట్టి వినాయకులను పూజించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించవచ్చన్నారు. వినాయక చవితి పర్వదినాన ప్రజలు మట్టి వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ కోసం గత 15 సంవత్సరాలుగా ఎలాంటి స్వార్థం లేకుండా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు భగవంతుని ఆశీస్సులతో పాటు ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం..భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం అని వాసవి క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు బాధలుగా మా నగేష్, నర్సప్ప, ములిగే రవి తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో ఘనంగా బాల గణపతి ప్రతిష్టాపన

**మహా గణపతి కమిటీ వారి ఆధ్వర్యంలో**

**16వ సంవత్సరం అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు**



**ములుగు జిల్లా బండారుపల్లి సెప్టెంబర్14(మీడియా టుడే)**

ములుగు జిల్లా బండారుపల్లి గ్రామంలో మహా గణపతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ బాల గణపతి స్వామివారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరుసగా 16వ సంవత్సరం గణనాథుని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తీర్థల శ్రీనివాస్ దంపతులు బాల గణపతి విగ్రహ దాతలుగా వ్యవహరించి స్వామివారి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని మహా గణపతి కమిటీ సభ్యులు కోరారు. విఘ్నాలను తొలగించే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించి గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహా గణపతి కమిటీ సభ్యులు భాస్కర్, రేవంత్, పరమేష్, మధుకర్, రాహుల్‌తో పాటు గ్రామ భక్తులు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు14 (మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా గణనాథుడిని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా సహజసిద్ధమైన పద్ధతిలో వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో పాటు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మండల కేంద్రంలో గుర్తు తెలియని మృతదేహం కలకలం

**గ్రంథాలయం ఆవరణలో మృతదేహం గుర్తింపు.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయం ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. సోమవారం గ్రంథాలయం పరిసరాల్లో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఏటూరు నాగారం పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మార్చురీలో భద్రపరిచారు. మృతుడి గుర్తింపు, ఆచూకీకి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడి వివరాలను సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి వయస్సు, స్వస్థలం, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహం లభించిన ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు, మృతికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. వ్యక్తి సహజంగా మృతి చెందాడా, లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతుడిని గుర్తించేందుకు పోలీసులు స్థానికంగా వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతుడి గుర్తింపు, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కరెంట్ బిల్లులకు సోలార్‌తో చెక్

**సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి: జగ్గారెడ్డి - ప్రతి ఇంటికీ సోలార్ వ్యవస్థపై అవగాహన అవసరం**

**భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభోత్సవంలో జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబరు 14.**

పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నెలవారీ విద్యుత్ బిల్లులను తగ్గించుకునేందుకు సోలార్ విద్యుత్ వ్యవస్థలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సౌర విద్యుత్ వైపు దృష్టి సారించాలని సూచించారు. సంగారెడ్డి పట్టణంలో భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ సంస్థ నూతన బ్రాంచ్ కార్యాల యాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం గృహ, వాణిజ్య అవసరాలకు విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు విద్యుత్ ఖర్చులను నియంత్రించేందుకు సౌర విద్యుత్ మంచి ప్రత్యామ్నాయమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ అవసరాల కోసం సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి నిబంధనల మేరకు సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి యజమాని తమ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ మాట్లాడుతూ.. గృహ అవసరాలకు అనుగుణంగా ఒక కిలోవాట్ నుంచి పది కిలోవాట్ల వరకు వివిధ సామర్థ్యాల సోలార్ యూనిట్లు అందుబాటులోఉన్నాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలను బట్టి తగిన సామర్థ్యం కలిగిన వ్యవస్థను ఎంపిక చేసుకునేలా సలహాలు, సేవలు అందిస్తామని చెప్పారు. సబ్సిడీకి అర్హత ఉన్న వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. స్థానికులకు సేవలు అందుబాటులోకి.. సంగారెడ్డిలో బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో జిల్లాలోని ప్రజలకు సోలార్ విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు, సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని నిర్వాహకులు తెలిపారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, విద్యుత్ ఖర్చులను తగ్గించుకునే మార్గాలను వివరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్, కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ రెడ్డి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



**సూర్యాపేట, సెప్టెంబర్ 14 (మీడియా టుడే):**

దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణంతో పాటు చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్త బస్‌స్టాండ్ ఫ్లైఓవర్, పొట్టి శ్రీరాములు సెంటర్, వాణిజ్య భవన్ చౌరస్తా, శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం తదితర ప్రాంతాల్లో అన్నదానం, అల్పాహారం, పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అల్పాహారం, పండ్లు, బ్రెడ్ అందజేశారు. కాసరాబాద అపూర్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించారు. అలాగే పట్టణంలోని 15, 28, 33, 47వ వార్డులతో పాటు 60 ఫీట్ల రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. త్రివేణి పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. చివ్వెంల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్, పెన్‌పహాడ్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని ప్రజలకు స్వయంగా అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన ప్రజానాయకుడని, సూర్యాపేట అభివృద్ధితో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాపూర్‌లో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో**

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో రుద్ర సేన యూత్, గజన యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా గణపతిని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా గణపతిని పూజించడం మన సంప్రదాయంలో ప్రత్యేకమైన విశిష్టతను కలిగి ఉంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యతను చాటిచెప్పే పండుగగా నిలుస్తాయి. ఈ సందర్భంగా గణపతి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా పిట్టల అకిరా నందన్ అనే బాలుడు గణపతిని చేతపట్టుకుని భక్తిశ్రద్ధలతో మండపం వద్దకు తీసుకువెళ్లాడు. ఈ దృశ్యం అక్కడికి వచ్చిన భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల, ఉపసర్పంచ్ కత్తుల సాంబరాజు, రుద్ర సేన యూత్, గజన యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు..

## న్యూ అయోధ్యనగర్ కాలనీ రోడ్డు నెంబర్. 06 లో

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**యువ విఘ్నహరత ఆధ్వర్యంలో తొలి పూజా కార్యక్రమం.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీ వాసులు**

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 14 న్యూస్**

న్యూ అయోధ్యనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 06 లో యువ విఘ్నహరత ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తొలి పూజా కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, యువత, కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, మంగళహారతులు సమర్పించారు. కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలందరికీ వినాయకుడి ఆశీస్సులు కలగాలని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు యువ విఘ్నహరత కమిటీ యువత ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజా కార్యక్రమాలు, ప్రసాద వితరణ, ఇతర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. యువతను ఆధ్యాత్మికత, సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంతో పాటు కాలనీలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తొలి పూజా కార్యక్రమంలో విగ్రహం దాత ఫ్యామిలీ యువ విఘ్నహరత కమిటీ సభ్యులు, యువత, కాలనీ పెద్దలు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో న్యూ అయోధ్యనగర్ కాలనీలో భక్తిమయ వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రానున్న రోజుల్లో కూడా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా జరిగేందుకు కాలనీ ప్రజలందరూ సహకరించాలని యువ విఘ్నహరత కమిటీ సభ్యులు కోరారు.





# సహజంగా మగ్గిన మామిడిపండ్లు

## గుర్తించడం ఎలా, ఏవి ప్రమాదం?



వేసవి వచ్చిందంటే చాలు, మామిడిపండ్ల రాయల్టీ మొదలైనట్లే. నోరూరించే మామిడి పండ్లను ఆస్వాదించాలని అందరూ ఆరాటపడతారు. అయితే, మార్కెట్లో లభించే అన్ని మామిడిపండ్లు సహజంగా పండినవి కావు. త్వరగా సొమ్ము చేసుకోవాలనే అత్యాశతో కొందరు వ్యాపారులు రసాయనాలను ఉపయోగించి కాయలను కృత్రిమంగా పండిస్తున్నారు. ఇలా రసాయనాలతో పండిన మామిడిపండ్లు ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, సహజంగా మగ్గిన మామిడిపండ్లను ఎలా గుర్తించాలి, రసాయనాలతో పండినవి ఎందుకు ప్రమాదకరమో తెలుసుకుందాం.

### సహజంగా మగ్గిన మామిడిపండ్లను గుర్తించడం ఎలా?

సహజంగా పండిన మామిడిపండ్లను కొన్ని సులభమైన పద్ధతుల ద్వారా గుర్తించవచ్చు

**రంగు:**

సహజంగా పండిన మామిడిపండ్లు ఒకే రంగులో కాకుండా, పసుపు మరియు ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో లేదా కొన్నిసార్లు ఎరుపు రంగుతో కూడి ఉంటాయి. రసాయనాలతో పండినవి పండు మొత్తం ఒకే ప్రకాశవంతమైన పసుపు రంగులో కనిపిస్తాయి, అక్కడక్కడ ఆకుపచ్చ లేదా నల్లటి మచ్చలు ఉండవచ్చు. వాసన: సహజంగా పండిన మామిడిపండ్ల నుండి మధురమైన, సహజ సిద్ధమైన వాసన వస్తుంది. రసాయనాలతో పండిన పండ్ల నుండి ఘాటైన వాసన రావచ్చు, లేదా అసలు వాసనే రాకపోవచ్చు.

**తాకి చూడటం:**

సహజంగా పండిన మామిడిపండును నొక్కితే కొద్దిగా మెత్తగా అనిపిస్తుంది. రసాయనాలతో పండినవి ఎక్కువగా మెత్తగా లేదా అసహజంగా గట్టిగా ఉండవచ్చు.

**రుచి:**

సహజంగా పండిన మామిడిపండ్లు చాలా తియ్యగా, పులుపు లేకుండా ఉంటాయి. రసాయనాలతో పండినవి అంత తియ్యగా ఉండవు, కొన్నిసార్లు కొద్దిగా పులుపు ఉండవచ్చు. వీటిని తిన్నప్పుడు నోరు లేదా గొంతులో మంటగా అనిపించవచ్చు.

**గుజ్జు:**

సహజంగా పండిన మామిడిపండు లోపల గుజ్జు ప్రకాశవంతమైన ఎరుపు లేదా పసుపు రంగులో, రసంతో నిండి ఉంటుంది. రసాయనాలతో పండిన పండు గుజ్జు లేత పసుపు లేదా ముదురు పసుపు రంగులో ఉండి, రసం తక్కువగా ఉంటుంది. గుజ్జు అంతా ఒకే విధంగా పండి ఉండదు.

**నీటి పరీక్ష (ఫ్లోట్ టెస్ట్):**

ఒక బకెట్ నిండా నీరు తీసుకుని, అందులో మామిడిపండ్లను వేయండి. సహజంగా పండిన మామిడిపండ్లు నీటిలో మునిగిపోతాయి. రసాయనాలతో పండినవి నీటిపై తేలుతాయి.

**బేకింగ్ సోడా పరీక్ష:**

ఒక గిన్నెలో నీరు తీసుకుని, కొద్దిగా బేకింగ్ సోడా కలపండి. అందులో మామిడిపండును ఒక నిమిషం పాటు ఉంచండి. ఆ తర్వాత పండును కడిగి చూడండి. పండు రంగు మారితే అది రసాయనాలతో పండినట్లు అనుమానించవచ్చు.

**కృత్రిమంగా పండించడానికి ఉపయోగించే రసాయనాలు మరియు ప్రమాదాలు:**

మామిడిపండ్లను కృత్రిమంగా పండించడానికి ఎక్కువగా ఉపయోగించే రసాయనం కాల్షియం కార్బైడ్. ఇది వాతావరణంలోని తేమతో చర్య జరిపి ఎసిటిలీన్ వాయువును విడుదల చేస్తుంది. ఈ వాయువు పండ్లను త్వరగా పక్వానికి వచ్చేలా చేస్తుంది. అయితే, పారిశ్రామిక స్థాయిలో ఉపయోగించే కాల్షియం కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్ఫరస్ వంటి హానికరమైన మలినాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం.

**కాల్షియం కార్బైడ్ తో పండిన మామిడిపండ్లను తినడం వల్ల కలిగే ప్రమాదాలు:**

**నాడీ వ్యవస్థపై ప్రభావం:**

ఎసిటిలీన్ వాయువు నాడీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మైకం, తలనొప్పి, నిద్రలేమి, మానసిక గందరగోళం వంటి సమస్యలు తలెత్తవచ్చు.

**జీర్ణ సమస్యలు:**

కడుపు నొప్పి, వికారం, వాంతులు, డయేరియా వంటి జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురవ్వవచ్చు.

**చర్మ సమస్యలు:**

చర్మంపై దద్దుర్లు లేదా పుండ్లు ఏర్పడవచ్చు.


దీర్ఘకాలిక అనారోగ్యాలు: కాల్షియం కార్బైడ్ లోని మలినాలు కాలేయం మరియు కిడ్నీలపై ప్రభావం చూపవచ్చు. కొన్ని అధ్యయనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రేరేపించవచ్చని సూచిస్తున్నాయి.

మింగడంలో ఇబ్బంది, అధిక దాహం, బలహీనత వంటి లక్షణాలు కూడా కనిపించవచ్చు. భారతదేశంలో కాల్షియం కార్బైడ్ ను ఉపయోగించి పండ్లను పండించడం నిషేధించబడింది. పండ్లను పండించడానికి ఇథిలీన్ వాయువును ఉపయోగించడానికి అనుమతి ఉంది, ఇది సహజంగా పండ్లలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ మరియు ఆరోగ్యానికి అంతగా హానికరం కాదు. మామిడిపండ్ల సీజన్లో వాటిని ఆస్వాదించడం ముఖ్యం, కానీ ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్త పడటం అంతే ముఖ్యం. మామిడిపండ్లను కొనుగోలు చేసేటప్పుడు వాటి రంగు, వాసన, మెత్తదనం వంటి లక్షణాలను జాగ్రత్తగా గమనించండి. వీలైతే, నీటి పరీక్ష వంటివి చేసి నిర్ధారించుకోండి. సహజంగా పండిన మామిడిపండ్లనే ఎంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఒకవేళ రసాయనాలతో పండించినవి అని అనుమానం వస్తే, వాటిని పూర్తిగా కడిగి, ముఖ్యంగా గోరువెచ్చని నీటిలో కొంతసేపు ఉంచి తినడం మంచిది. అయినప్పటికీ, రసాయనాలతో పండిన పండ్లకు దూరంగా ఉండటమే ఉత్తమ మార్గం.

## అవాంఛిత రోమాలతో బాధపడుతున్న మహిళలు..

# ఈ చిట్కాలను పాటించాలి..!

అవాంఛిత రోమాల సమస్యతో చాలా మంది మహిళలు బాధపడుతుంటారు.



ముఖంపై అవాంఛిత రోమాలు ఎక్కడ ఉన్నా కూడా అంద విహీనంగా కనిపిస్తారని ఆత్మన్యూనతకు లోనవుతుంటారు. అందులో భాగంగానే అన్‌వాంటెడ్ హెయిర్‌ను తొలగించు కోవడానికి ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలను పాటిస్తుంటారు. అయితే ఇందుకు అంత శ్రమించాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా అవాంఛిత రోమాలను తొలగించుకోవచ్చని బ్యూటీ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. కొన్ని రకాల పదార్థాలను ఉపయోగించి ఇంటి చిట్కాలను పాటిస్తే అవాంఛిత రోమాలను సులభంగా తొలగించుకోవచ్చని వారు అంటున్నారు. ఇందుకు గాను ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### చక్కెర, నిమ్మరసం మిశ్రమం..

2 టేబుల్ స్పూన్ల చక్కెర, 2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం, 8 టేబుల్ స్పూన్ల నీళ్లను కలిపి ఈ మిశ్రమాన్ని పాన్‌లో వేసి సన్నని మంటపై వేడి చేయాలి. కొంత సేపటికి చక్కెర పూర్తిగా కరిగిపోతుంది. జెల్ లాంటి పదార్థం ఏర్పడుతుంది. ఇది కాస్త వేడిగా ఉండగానే అవాంఛిత రోమాలు ఉన్న చోట రాయాలి. అనంతరం దానిపై ఒక శుభ్రమైన వస్త్రాన్ని ఉంచాలి. కాస్త ఆరాక వెంటనే వస్త్రాన్ని లాగాలి. దీంతో అవాంఛిత రోమాలు ఊడిపోయి వచ్చేస్తాయి. తరువాత నీళ్లతో కడిగేసి మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే అవాంఛిత రోమాల సమస్య ఉండదు. అయితే ఈ చిట్కా కొందరికి పడకపోవచ్చు. సున్నితమైన చర్మం ఉన్నవారు ఈ చిట్కాను పాటించకపోవడమే మంచిది.

### తేనె, నిమ్మరసం..

1 టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం తీసుకుని బాగా కలిపి అవాంఛిత రోమాలు ఉన్న చోట రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే అవాంఛిత రోమాలు రాలిపోతాయి. ఈ చిట్కా కాస్త ఆలస్యంగా పనిచేస్తుంది. కానీ చక్కని ఫలితాలను ఇస్తుంది. పైగా ఎలాంటి నొప్పి, బాధ ఉండవు. అలాగే 1-2 టేబుల్ స్పూన్ల పసుపులో కాస్త పాలు లేదా పెరుగు కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని సంబంధిత చోట్ల రాయాలి. పూర్తిగా తడి ఆరిపోయాక స్క్రబ్ చేస్తూ కడిగేయాలి. ఈ చిట్కా కూడా అవాంఛిత రోమాలను తొలగించడంలో అద్భుతంగానే పనిచేస్తుంది.

### బొప్పాయి పండు మిశ్రమం..

1 లేదా 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి పండు గుజ్జును తీసుకుని అందులో కాస్త పసుపు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని సంబంధిత చోట్ల రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. వారంలో 2-3 సార్లు ఈ చిట్కాను పాటించాలి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య తగ్గిపోతుంది. 1 ఎగ్ వైట్‌ను తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ చక్కెర, అర టేబుల్ స్పూన్ కార్న్ ఫ్లోర్ ను వేసి మెత్తని పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రాసి పూర్తిగా పొడిగా మారిన తరువాత స్క్రబ్ చేస్తూ కడిగేయాలి. ఇలా తరచూ చేస్తున్నా కూడా అవాంఛిత రోమాలను సులభంగా తొలగించుకోవచ్చు. 2 టేబుల్ స్పూన్ల శనగపిండిలో తగినంత నీళ్లు, రోజ్ వాటర్ వేసి కలిపి అందులోనే కాస్త పసుపును కూడా వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. దీన్ని రాస్తున్నా కూడా అన్‌వాంటెడ్ హెయిర్ తొలగిపోతుంది. ఇలా ఈ చిట్కాలను పాటిస్తే సమస్య తగ్గడంతోపాటు ముఖం అందంగా కూడా మారుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారికి

# వరం ఈ ఆకులు..

## ఇంకా ఎన్నో లాభాలను పొందవచ్చు..

పొడపత్రి ఆకు.. దీన్నే కేరళ జిన్సెంగ్ అని, బ్రహ్మ మూలిక అని కూడా పిలుస్తారు. ఈ మొక్క మన దేశంలోని పశ్చిమ కనుమల్లో ఎక్కువగా పెరుగుతుంది. కేరళలో ఈ మొక్కలు మనకు ఎక్కడ చూసినా కనిపిస్తాయి. ఆయుర్వేదంలో ఈ మొక్క ఆకులను ఎంతో పురాతన కాలం నుంచే ఉపయోగిస్తున్నారు. ఈ మొక్క ఆకులు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పొడపత్రి ఆకులను నేరుగా తినవచ్చు. లేదా రసం చేసి కొద్ది మొత్తాల్లో తాగవచ్చు. పొడ పత్రి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలసట, నీరసం తగ్గుతాయి. ఒత్తిడి, ఆందోళ నుంచి ఉపశమనం లభిస్తుంది. పొడపత్రి ఆకులను తీసుకోవడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఇందుకు గాను ఆకులను రాత్రి పూట తినాల్సి ఉంటుంది.

**ఆర్థరైటిస్ నొప్పులకు..**

పొడపత్రి ఆకుల్లో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ ఆకులను తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గిపోతాయి. పొడపత్రి ఆకుల్లో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉన్నాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంతోపాటు కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొడపత్రి ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. అందువల్ల ఈ ఆకులను తింటే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ సమస్యకు..**

పొడపత్రి ఆకుల్లో యాంటీ ఫాటిగ్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తింటే ఎంతటి నీరసం, అలసట అయినా త్వరగా తగ్గిపోతాయి. మళ్లీ చురుగ్గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. పొడపత్రి ఆకుల్లో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకులను తింటే నరాల బలహీనత తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.




పొడపత్రి ఆకులను షుగర్ ఉన్నవారికి వరంగా చెప్పవచ్చు. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ క్రమంగా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో కలుస్తాయి. దీంతో షుగర్‌ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవచ్చు.

**జాగ్రత్త అవసరం..**

పొడపత్రి ఆకులను నేరుగా తినవచ్చు. లేదా రసం తీసి తాగవచ్చు. కానీ స్వల్ప మొత్తాల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఇది వ్యక్తి శరీర తత్వం, ఉన్న వ్యాధిని బట్టి మారుతుంది. కనుక ఈ ఆకులను వాడాలనుకుంటే ఆయుర్వేద వైద్యుల సలహా తీసుకోవాలి. ఒకటి లేదా రెండు ఆకులను తినడం, ఒక టీస్పూన్ రసం సేవించడం సురక్షితంగా భావిస్తారు. పలు రకాల ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ పొడపత్రి ఆకులను విరివిగా ఉపయోగిస్తారు. రాత్రి పూట పొడపత్రి ఆకులను పాలతో తీసుకుంటే పురుషులకు మేలు జరుగుతుంది. గాయాలు, పుండ్లు, చర్మ సమస్యలను తగ్గించేందుకు కూడా ఈ ఆకులను ఉపయోగించవచ్చు. కొద్దిగా పేస్ట్‌లా చేసి ఈ ఆకులను రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా తగ్గుతాయి. అయితే అలర్జీలు ఉన్నవారు ఈ ఆకులను వాడకూడదు.

# బీసీ వాదం ఇప్పుడు వీస్తున్న గాలి



అధికార పార్టీ సామాజిక కులగణన నిర్వహించిన తర్వాత ఎవరి శాతం ఎంతో తెలిసిపోయింది. ఆయా కులాలకు ఎవరి వాటా ఎంతో అవగతం అయింది. ఈ గాలి త్వరలో రాజకీయ తుఫానుగా మారే సంకేతాలను ఇస్తున్నది. వెనుకబడిన కులాలకు ఒక ఆశాకిరణంలా కనపడుతున్నది. ఇప్పటిదాకా 'బడితె ఉన్నోడిదే బర్రె' అన్నట్టు అన్ని పార్టీలు తమ తమ కులాల ప్రాతిపదికన టికెట్లు ఇచ్చాయి. పైకి సామాజిక సమతూకం అంటూనే తీరా చూస్తే అధికార వర్గానికి అగ్ర తాంబూలం ఇచ్చాయి. అంతవరకు చెప్పిన మాటలన్నీ ఎన్నికల సమయానికి మర్చిపోయి బీసీలకు మొండి చేయి చూపించాయి. ఈ పరిస్థితిలో మంచికో చెడ్డకో, ఇష్టం ఉన్నా లేకున్నా, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ తెలంగాణలో కులగణనకు శ్రీకారం చుట్టి పూర్తి చేసింది. ఈ చర్య క్రమంగా అన్ని రాజకీయ పార్టీలలో బహుజనులను ఏకం చేసే విధంగా సామాజిక విప్లవాత్మక మార్పుగా పరిణమించనున్నది. ఇటీవల దేశంలో ఏర్పడిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ, జాతీయ స్థాయిలలో ఆయా పార్టీలు తమ మూల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవలసిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. రాహుల్‌గాంధీ దేశమంతా చేసిన పాదయాత్ర సామాజిక కులగణనను రాజకీయ పార్టీల ఎజెండా మీదికి బలవంతంగానైనా తెచ్చింది. దీని ప్రభావం గత ఏడాది పార్లమెంటు ఎన్నికల ఫలితాలపైన కనపడింది. అలాగే తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడి వాక్చాతుర్యంపై, ఇచ్చిన వాగ్దానాలపై విశ్వాసంతో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. కాంగ్రెస్ తన హామీలలో ప్రధాన భాగమైన సామాజిక కులగణనను చేపట్టి పూర్తి చేసింది. మరోవైపు ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించింది. దేశంలోనే ఎస్సీ వర్గీకరణను చట్టం ద్వారా అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం ఖ్యాతిని ఆర్జించింది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థలలో వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అధికారికంగా ఇవ్వడానికి సంకల్పించింది. ఈ విధంగా భవిష్యత్తులో జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్యమ రూపు దాల్చడానికి రోడ్డు క్లియర్ చేసింది. ఇన్నాళ్ళూ నివురుగప్పిన నిప్పులా ఉన్న వెనుకబడిన వర్గాలు త్వరలో తమ హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై ముందెన్నడూ లేనంత ఒత్తిడి పెంచనున్నాయి.


# ఆపరేషన్ సిందూర్

## శత్రుదేశానికి గట్టి హెచ్చరిక





'ఆపరేషన్ సిందూర్ లక్ష్మణరేఖ - ఇంకోసారి దాడి చేస్తే చొరబడి మరీ అంతు చూస్తాం'... పాకిస్థాన్ సరిహద్దుకు దగ్గరగా, తాము నాశనం చేశామని పాకిస్థాన్ ప్రకటించుకున్న అదంపూర్ ఎయిర్‌బేస్ వేదికగా, పాకిస్థాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన హెచ్చరిక ఇది. ఓ వైపు పాకిస్థాన్ డ్రోన్లను, మిస్సైళ్లను నేలకూల్చిన %ూ-%400, మరోవైపు బ్రహ్మోస్‌తో పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లను పనికి రాకుండా చేసిన సుఖోయ్ యుద్ధ విమానం ఉండగా మోదీ ఈ హెచ్చరిక చేశారు. ధీరులైన సైనికులు పిడికిలి బిగించి చేసిన 'భారత్ మాతాకీ జై' అనే నినాదాలు సమీపంలోని పాకిస్థాన్‌లోనూ ప్రతిధ్వనించి ఉంటాయి. భారత్ సామర్థ్యం, బలం ప్రధాని మాటల్లో, చేతల్లో ప్రపంచం అంతా చూసింది. భారత సైన్యం పరాక్రమానికి ఆపరేషన్ సిందూర్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది. ప్రశాంతంగా ఉన్న కశ్మీర్ టూరిజం, పరిశ్రమల రాకతో ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఉగ్రవాద జాడలేమీ మిగలవని భయపడిన పాకిస్థాన్ ఆర్మీ తన కుట్రలను అమలు చేసి తన నెత్తిమీదే చేయి పెట్టుకుంది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కశ్మీర్ ప్రజలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించిన వారానికే పహల్గాంలో టూరిస్టులను చంపేశారు. వెళ్లి మోదీకి చెప్పుకోవాలని పర్యాటకులకు సూచించారు. భారతీయుల జోలికి వచ్చినందుకు వారికి అప్పటికే డెత్ డేట్ ఖరారు అయిందని తర్వాత పరిణామాలు నిరూపించాయి. భారత్ దాడి చేస్తుందని ప్రపంచం అంతా తెలుసు, పాకిస్థాన్‌కూ తెలుసు. అయినా సరే, ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రధాని మోదీ నేతృత్వంలో అమలు చేశారు. తమ ఉగ్రవాద శిబిరాల జాడలు భారత్‌కు తెలియవని అనుకున్నారు. ప్రార్థనా మందిరాల్లో ఉన్నాయి కాబట్టి టెర్రరిస్టుల్ని కాపాడుకోవచ్చని అనుకున్నారు. కానీ ఆపరేషన్ సిందూర్ వంద మందికిపైగా కరుడుగట్టిన ఉగ్రవాదుల అంతం చూసింది. ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఆర్మీ, పాలకులు పాల్గొన్న సత్యాన్ని ప్రపంచానికంతటికీ భారత్ తెలియజెప్పింది. పాకిస్థాన్ పిచ్చిపట్టినట్లుగా భారత సరిహద్దుల్లో డ్రోన్ దాడులు చేస్తే, వాటిని కూల్చివేసి, నేరుగా పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు గురిపెట్టింది. తీవ్రంగా దెబ్బతిన్న పాకిస్థాన్... టర్కీ నుంచి తెచ్చుకున్న డ్రోన్లు, చైనా ఇచ్చిన హతాఫ్ క్షిపణులతో దాడికి ప్రయత్నించినా, అన్నింటినీ భారత్ నేలమట్టం చేసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్‌కు ఉనికి సమస్య వచ్చేసింది, అందుకే కాళ్ల బేరానికి వచ్చింది. 'ఆపరేషన్ సిందూర్'లో మన సైన్యం ధ్వంసం చేసిన ఎయిర్‌బేస్‌లలో అత్యంత ముఖ్యమైనది రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్. ఇది పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ లాజిస్టిక్, కమాండ్ హబ్. ఇక్కడ ఉన్న %జ-%130 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్, %xూ-%78 రీఫ్యూయలింగ్ ట్యాంకర్స్, ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్‌ను భారత దళాలు ధ్వంసం చేశాయి. చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్ మీద భారత్ చేసిన దాడిలో డ్రోన్ సౌకర్యాలు, ఫైటర్ జెట్‌లు ధ్వంసమయ్యాయి. %జేఖీ-%17, మిరాజ్ ఫైటర్ జెట్ స్క్వాడ్రన్‌లను కలిగి ఉన్న రఫీకీ ఎయిర్‌బేస్‌నూ భారత దళాలు టార్గెట్ చేసి ధ్వంసం చేశాయి. రహీం యార్‌ఖాన్ ఎయిర్‌బేస్ రన్‌వేలో భారీ గొయ్యి పడేలా భారత దళాలు బాంబులు వేశాయి. సింధ్ ప్రావిన్స్‌లోని సుక్కూర్ ఎయిర్‌బేస్ రన్‌వే, సౌకర్యాలు దెబ్బతిన్నాయి. పంజాబ్‌లోని చునియన్ ఎయిర్‌బేస్ మీద చేసిన దాడిలో ఎయిర్ డిఫెన్స్ రాడార్‌లు ధ్వంసమయ్యాయి. సింధ్‌లోని భోలారీ ఎయిర్‌బేస్ హ్యాంగర్, రన్‌వేకు పెద్ద నష్టం వాటిల్లి, అక్కడ 50 మందికి పైగా మరణించారు. వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసుఫ్, నలుగురు ఎయిర్‌మెన్ ఉన్నారు. ముషాఫ్ ఎయిర్‌బేస్‌పై భారత్ చేసిన దాడితో కిరనా హిల్స్‌లో భూగర్భ న్యూక్లియర్ నిల్వ స్థలాలకు సమస్యలు వచ్చాయని చెబుతున్నారు. ఈ దాడి పాకిస్థాన్‌లో ఆందోళనను రేకెత్తించింది. ఈ స్థావరం పాక్ ఆక్రమిత కశ్మీర్ సమీపంలో ఉంది. పాకిస్థాన్ సైన్యం లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి 35%-%40 మంది సైనికులను కోల్పోయింది. ఎయిర్‌ఫోర్స్ అనేక హైటెక్ ఎయిర్ క్రాఫ్ట్‌లను కోల్పోయింది. ఈ దాడులు పాకిస్థాన్ రక్షణ సామర్థ్యాలను, ఆత్మ స్థైర్యాన్ని బాగా దెబ్బతీశాయి. ఎంతగా అంటే భారత ప్రధాని అదంపూర్ ఎయిర్‌బేస్‌లో ప్రసంగిస్తే దానికి పోటీగా పాకిస్థాన్ ప్రధాని కూడా ఓ ఎయిర్‌బేస్‌కు వెళ్లారు. కానీ అక్కడ ఎయిర్‌బేస్ లేదు. యుద్ధ ట్యాంక్‌పై నిలబడి మాట్లాడాల్సి వచ్చింది. మత మౌఢ్యంతో నిండిన టర్కీ.. భారత్‌పై వ్యతిరేకతను నరనరాన నింపుకున్న చైనా తప్ప, ఎవరూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వలేదు. బ్రహ్మోస్ క్షిపణుల దెబ్బకు పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చింది. కాల్పులు ఆపాలంటూ పాక్ ఆర్మీనే మొదట ప్రతిపాదించింది. అప్పటికే భారత్ తన లక్ష్యాలను చాలావరకూ సాధించింది. వందమంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. పాకిస్థాన్ సైన్యం సమీపకాలంలో కోలుకోలేని విధంగా దాని మౌలిక సదుపాయాల్ని దెబ్బతీసింది. మరొక్కరోజు ఘర్షణలు కొనసాగి ఉంటే కరాచీ పోర్టు నుంచి ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టు వరకూ ఏవీ మిగిలేవి కావు. భారత్ సాధించిన విజయం ఎంత పద్ధతిగా ఉందో చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నాయి. మన బ్రహ్మోస్ క్షిపణి కోసం 17 దేశాలు ప్రతిపాదనలు పెట్టాయి. యుద్ధం ఎలాంటిదైనా వినాశనమే. అందులో విజేతలు సాంకేతికంగా ఉంటారు కానీ.. యుద్ధం చేసిన వారంతా నష్టపోతారు. ఆ విషయమే ప్రధాని మోదీ చెప్పారు. ఇది యుద్ధాల యుగం కాదన్నారు. అదే సమయంలో ఉగ్రవాద యుగం కూడా కాదని స్పష్టం చేశారు. శత్రువును ఓడించడమే యుద్ధంలో విజయం కానీ.. చంపడం కాదు. చంపడం కన్నా.. ఓడించడం ద్వారా జీవితకాలం ఆ విజయం నిలుస్తుంది. ఈ యుద్ధనీతిని బాగా ఔపోసన పట్టిన నేత ప్రధాని నరేంద్రమోదీ. ఈ భరతమాత ముద్దుబిడ్డ మనదేశాన్ని ప్రపంచంలో అత్యున్నత శక్తిగా నిలబెట్టారు. ఆపరేషన్ సిందూర్ భారత చరిత్రలో ఓ విజయపతాక.

# సిక్కిం విలీనానికి ఏభై ఏళ్ళు




స్వతంత్ర భారత చరిత్రలో సిక్కిం విలీనం ఒక ప్రధాన ఘట్టం. మే 16, 1975న జరిగిన ఈ చారిత్రక ఘట్టానికి ఏభై ఏళ్ళు నిండినందున నాటి గొలుసుకట్టు సంఘటనలు, రాజకీయ పరిస్థితులు, ఇందిరాగాంధీ దూరదృష్టి వంటి అంశాలను సింహావలోకనం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. భారతదేశానికి ఈశాన్య సరిహద్దులో నేపాల్, భూటాన్‌ల నడుమ ఒక రాష్ట్రం సిక్కిం. వైశాల్యంలో గోవాకు ఒక మెట్టు పైన ఉండే సిక్కిం, జనాభా పరంగా అతి చిన్న రాష్ట్రం. ప్రకృతి సౌందర్యానికి, ప్రశాంతతకు నెలవై, హిమాలయాల పర్వతశ్రేణి ఒడిలో ఒదిగి 500 సంవత్సరాలుగా మనుగడ సాగిస్తున్న దీని చరిత్ర ఆద్యంతం ఆసక్తికరమైనదే. ఎనిమిదవ శతాబ్దంలో పద్మసంభవ (టిబెటన్ భాషలో గురు రింపోచే) అనే బౌద్ధగురువు టిబెట్‌తో పాటు సిక్కింకు వజ్రయాన బౌద్ధాన్ని పరిచయం చేయగా, కొన్ని శతాబ్దాల తరువాత రాజ వంశీకులు (చొగ్యాల్) దానిని అవలంబించారు. ఇరుగు పొరుగు రాజ్యాలైన నేపాల్, భూటాన్‌ల దాడులకు గురైనప్పుడల్లా సిక్కింను టిబెట్ కాపాడేది. 18వ శతాబ్దపు చివర్లో చైనాకు చెందిన క్వింగ్ రాజులు కొన్నాళ్ళు పాలించగా, 1853లో ఈస్ట్ ఇండియా కంపెనీ (బ్రిటిష్) పరమైంది. ఎన్నో మలుపులు తిరిగిన తరువాత 1918లో బ్రిటిష్ ప్రభుత్వం... రక్షణ, విదేశీ వ్యవహారాలు మినహా సిక్కింకు అంతర్గత వ్యవహారాలలో పూర్తి స్వేచ్ఛనిచ్చింది. సిక్కిం స్టేట్ కాంగ్రెస్ 1948లో రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించడం ప్రారంభించింది. సిక్కిం రాజు%-% భారత ప్రధాని నెహ్రూ సహాయం కోరగా, భారత్ ఒక దివాన్‌ను, కొంత భద్రతా బలగాన్ని అక్కడకు పంపించింది. అప్పుడు ఉత్పన్నమైన విలీన ప్రతిపాదనను "చిన్నదైన ఒక సార్వభౌమ దేశాన్ని కబళించామన్న అపప్రథ తమకు అక్కరలేదని, పైగా ఆ విలీనం చైనాను రెచ్చగొట్టేదిగా కనిపిస్తుంది" అంటూ తిరస్కరించారు నెహ్రూ. 1950లో భారత రక్షణలో మెసిలే రాజ్యంగా సిక్కిం అవతరించింది. 1962లో జరిగిన చైనా%-%భారత్ యుద్ధం భారత రక్షణ వ్యవస్థలో పెను మార్పులకు దారి తీసింది. రక్షణ విషయంలో లాల్ బహదూర్ శాస్త్రి, తరువాత ఇందిరా గాంధీ కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. 1967లో సిక్కిం%-%చైనా సరిహద్దుల్లో గల నాథులా, చోలా కనుమల వద్ద ఇనుప కంచె వేస్తున్న భారత సరిహద్దు దళాల సైనికులను చైనా సైనికులు వెనక్కు జరగమన్నారు. అయినా భారత దళాలు వెనుకడుగు వేయలేదు. ఫలితంగా ఘర్షణ జరిగింది. నాథులా కనుమ వద్ద సెప్టెంబర్‌లో, చోలాలో అక్టోబర్‌లో జరిగిన ఘర్షణలలో ఇరువైపులా ప్రాణ నష్టం జరిగింది. భారత శక్తిని తక్కువ అంచనా వేసిన చైనా దళాలు, మన సైనికుల తెగువతో వెనుదిరిగారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సిక్కిం భౌగోళిక, వ్యూహాత్మక ప్రాముఖ్యతపై దృష్టి సారించి, దీర్ఘకాలిక ప్రణాళికా రచనలో నిమగ్నమయ్యారు. సిక్కిం ఉత్తరాన ఉన్న చుంబి లోయపై చైనా కన్నువేసిందని ఆమెకు స్పష్టమైన సంకేతాలు అందాయి. సిక్కిం విషయంలో ఒక బలమైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గ్రహించి, వెంటనే పావులు కదిపారు. 1973లో జరిగిన ప్రజా ఉద్యమం ధాటికి చొగ్యాల్ (సిక్కిం చక్రవర్తిని చొగ్యాల్‌గా పిలిచేవారు) భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించగా, భారత్ 1200 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను పంపి ఉద్యమాన్ని నియంత్రించింది. అయినా 1974లో సిక్కిం ప్రధానమంత్రి కాజీ లెండుప్ దర్జీ, సిక్కింను భారత్‌లో విలీనం చేయమని ఇందిరా గాంధీకి విజ్ఞప్తి చేయగా, ఆ ప్రక్రియకు అంకురార్పణ జరిగింది. విలీనం రెఫరెండం ద్వారా జరగాలని నిర్ణయించి, భారత ప్రభుత్వ బలగాల పర్యవేక్షణలో సిక్కిం ఎలక్షన్ కమిషన్‌కు ఆ పని అప్పజెప్పారు. ఏప్రిల్ 6న భారత్ భద్రతా సైనికులు రాజప్రాసాదంలోకి ప్రవేశించి 243 మంది సిక్కిం సైనికులను నిరాయుధులను చేశారు. దురదృష్టవశాత్తు ఒక సైనికుడు మరణించాడు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా, విలీనానికి మద్దతుగా 59,637 ఓట్లు రాగా, వ్యతిరేకంగా కేవలం 1,496 ఓట్లు పడ్డాయి. ఈ రెఫరెండం ప్రక్రియ మోసపూరితంగా భారత భద్రతా దళాల తుపాకుల కనుసన్నలలో జరిగిందని చైనా, పాకిస్తాన్‌లు విమర్శించాయి. దీనిని తిప్పికొడుతూ ఆజాద్ కశ్మీర్, టిబెట్‌ల వైనాలను ఇందిరాగాంధీ ఉదహరించారు. సిక్కిం విద్యార్థుల నిరసనను మన దళాలు సునాయాసంగా అణచివేశాయి. ఆండ్రూ డఫ్ అనే ఆంగ్ల పాత్రికేయుడు తన ' గ్రంథంలో నాటి సంఘటనలు పూసగుచ్చినట్లు వర్ణించాడు. 1975, ఏప్రిల్ 11%-%16 మధ్య జరిగిన రెఫరెండం భారత్‌లో సిక్కిం విలీనానికి మార్గం సుగమం చేసింది. సిక్కిం భారత్‌లో విలీనానికి రాజకీయ పరిస్థితులకు, సాంస్కృతిక కారణాలు కూడా తోడయ్యాయి. అదే ఏడాది మే 16న పార్లమెంట్‌లో 35వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింను 22వ రాష్ట్రంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. మొత్తానికి సిక్కిం విలీనం ద్వారా ఇందిరాగాంధీ తన రాజకీయ నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ ఏభై ఏళ్లలో సిక్కిం ఒక ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంది. వంద శాతం సేంద్రీయ వ్యవసాయాన్ని కొనసాగిస్తోంది. తలసరి ఆదాయంలో భారత్‌లో ప్రథమ స్థానాన్ని అందుకుంది. ఎటువంటి వేర్పాటు ఉద్యమాలు లేని ఈశాన్య రాష్ట్రంగా సిక్కిం ప్రపంచ పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. పర్యాటకుల స్వర్గధామమైన ఈ రాష్ట్రం, భారత సరిహద్దులలో ప్రకాశించే మణిపూసగా అభివర్ణించవచ్చు.





## 'బిగ్‌బాస్‌కు నేను సెట్ కాను'..


ఫోక్ సాంగ్స్, డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ ఇప్పుడు హీరోయిన్‌గా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. ఇడుపు కాయితం చిత్రంతో వెండితెరకు పరిచయం అవుతున్న ఆమె పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాసు వర్క్స్ బ్యానర్లపై నిర్మిస్తుండగా, ప్రియదర్శి హీరోగా నటిస్తున్నారు. ఇందులో నాగదుర్గ 'శ్రీలత' అనే తెలంగాణ యువతి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, 'ఇడుపు కాయితం' టైటిల్ కూడా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో నాగదుర్గ వరుస ఇంటర్వ్యూలతో ప్రేక్షకులకు మరింత చేరువవుతోంది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన నాగదుర్గ, తనకు బిగ్ బాస్ తెలుగు నుంచి ఆఫర్ వచ్చిన మాట నిజమేనని వెల్లడించింది. అయితే తాను ఆ షోకు సరిపోనని భావించి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పింది.నాకు భయం అనేది లేదు. కానీ బిగ్‌బాస్ షోకు నేను సెట్ కాను అనిపించింది. నేను చాలా సైలెంట్‌గా ఉంటాను. మొహమాటం ఎక్కువ. ఎవరికైనా 'నో' చెప్పాలన్నా చాలా ఇబ్బంది పడతాను. నా భావాల కంటే ఎదుటివారి భావాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను. అదే కొన్ని సందర్భాల్లో నాకు సమస్యగా మారుతుంది. కొన్నిసార్లు ఎదుటివారిని బాధ పెట్టకూడదనే ఆలోచనతో నేనే బాధపడుతూ ఏడ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి" అని నాగదుర్గ చెప్పింది. బిగ్‌బాస్ ఆఫర్ వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన సలహాల గురించి కూడా నాగదుర్గ ఆసక్తికర విషయాలు పంచుకుంది.

# నా అలవాటు మార్చుకోను

ఎన్ఐఏ ఏజెంట్ వైష్ణవిగా 'స్పై' సినిమాతో తెలుగు చిత్రసీమకు పరిచయమైన నటి ఐశ్వర్య మేనన్. ఆ తరువాత 'భజే వాయు వేగమ్'తో మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ రెండు చిత్రాలూ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా.. తనకంటూ ఫ్యాన్ ఫాలో యింగ్ పెంచుకున్నది ఈ భామ. ఒకవైపు కన్నడ, తమిళ్, మలయాళ సినిమాల్లో నటిస్తూనే మరోవైపు టాలీవుడ్ లోనూ పాగావేసిన ఈ ముద్దుగుమ్మ ఈసారి 'నాగబంధం'తో రంగంలోకి దిగింది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి. మాది వాస్తవానికి కేరళం రాష్ట్రం. కొన్ని కారణాల వల్ల తమిళనాడులోని ఈరోడ్‌కు వలసొచ్చి అక్కడే స్థిరపడ్డాం. దీంతో నా బాల్యమంతా తమిళనాడులోనే గడిచింది. బీటెక్ వరకు చదువుకున్న నాకు సినిమాల్లో నటించాలనే బలమైన కోరిక ఉండేది. ఆ ఆసక్తితోనే అవకాశాల కోసం ప్రయత్నించి కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాను. నాకు సంతోషం వచ్చినా, బాధ కలిగినా సోషల్‌మీడియాలో వ్యక్తం చేయడం అలవాటు. బాధకంటే ఆనందాన్నే ఎక్కువగా పంచుకుంటాను. ఓ సందర్భంలో నా ఫొటోల ను పోస్ట్ చేయగా.. సినిమా ఆఫర్ల కోసం ఇలాంటి ఫొటోలు పోస్ట్ చేస్తుందని చాలామంది బ్యాడ్ కామెంట్లతో విమర్శిం చారు. నన్ను ద్వేషించేవారికి నేను చెప్పేది ఒక్కటే. మీరు ఎగతాళి చేసినా, విమర్శించినా ఒకరికోసం నా అలవా టును మార్చుకోను. ఇతర భాషల్లో చేస్తున్న సినిమాలు మంచి ఆదరణకు నోచుకుంటున్నాయి. అందుకే తెలుగులోనూ నా టాలెంట్‌ను నిరూపించు కునేందుకు వచ్చాను. గతంలో నేను నటించిన రెండు టాలీవుడ్ సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపో యాయి. అయినా కూడా ఇక్కడ నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తునే ఉన్నాను. విజయానికి ముందు ఓటమి ఎదురవు తుందంటారు కదా. ఆ పాలసీనే నేను ఫాలో అవుతున్నా. కచ్చితంగా సక్సెస్ అవుతా. 'నాగబం ధం' ప్రేక్షకులను సరికొత్త ఆధ్యాత్మిక, అడ్వెంచర్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందిన సినిమా. అనంత పద్మనాభస్వామి ఆలయం, అక్కడి నాగబంధం రహస్యాల కాన్సెప్ట్ ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. విరాట్ కర్ణ, నభా నటేశ్‌లతో కలిసి సినిమాలో నటించడం కొత్త అనుభూతినిచ్చింది. నా అభిమాన నటుడు మలయాళం మెగాస్టార్ మమ్ముట్టి గారే. ఆయనతో ఒక్కసారైనా నటించాలనే కోరిక ఉండేది. ఆ అవకాశం అంత త్వరగా వస్తుందని అస్సలు ఊహించలేదు. ఆయనతో కలిసి నటించడాన్ని నేను ఎన్నటికీ మరిచిపోలేను. మమ్ముట్టి నటించిన బజూకా సినిమాలో నేను కీలకపాత్ర పోషిం చాను. ఈ చిత్రంలో నా నటనకు మంచి మార్కులే పడ్డాయి.

# రోజూ వేధించేవారు..

## చివరకు రాయి విసిరా .. స్కూల్ రోజుల్లో ఎదురైన చేదు అనుభవం



యువ నటి కయాదు లోహర్ తన స్కూల్ రోజుల్లో ఎదుర్కొన్న వేధింపుల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. పదో తరగతి చదువుతున్న సమయంలో కొందరు యువకుల వేధింపులను ఎదుర్కొన్నానని, ఒక దశలో సహనం కోల్పోయి ఆవేశంతో రాయి విసిరిన సంఘటన ఇప్పటికీ గుర్తుందని ఆమె చెప్పుకొచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కయాదు లోహర్, తాను పదో తరగతి చదువుతున్న రోజుల్లో ఇంటికి సమీపంలో ఉన్న ట్యూషన్‌కు వెళ్లేదాన్నని తెలిపారు. ఆ మార్గంలో ప్రతిరోజూ కొందరు అబ్బాయిలు తనను వేధించేవారని చెప్పారు. మొదటి రోజు వాటిని పట్టించుకోలేదని, రెండో రోజు కూడా మౌనంగానే వెళ్లిపోయానని, కానీ మూడో రోజు మాత్రం పరిస్థితి భరించలేకపోయా నని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ రోజు తీవ్ర కోపంతో రోడ్డుపై ఉన్న రాయిని తీసుకుని వారివైపు విసిరినట్లు కయాదు తెలిపారు. ఆ రాయి ఒక యువకుడి తలకు తగలడంతో అతడికి గాయమై రక్తస్రావం జరిగిందని చెప్పారు. ఆ ఘటన తర్వాత తాను అక్కడి నుంచి వెళ్లిపోయానని, తర్వాత ఏమైందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఆ సమయంలో కోపం, భయం, నిస్సహాయత కలిసి తనను అలా స్పందించేలా చేశాయని వివరించారు. ఆ సంఘటనను ఇప్పుడు తిరిగి గుర్తు చేసుకుంటే, ఎవరినైనా గాయపరచడం సరైన పద్ధతి కాదని కయాదు అంగీకరించారు. హింస ఎప్పుడూ పరిష్కారం కాదని చెప్పిన ఆమె, అయితే అప్పటి పరిస్థితుల్లో తనకు ఎదురైన వేధింపులు, మానసిక ఒత్తిడి కారణంగానే అలా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. సాధారణంగా తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తినని, కానీ ఎవరైనా తప్పు చేస్తే దానిని మౌనంగా భరించడం కూడా సరికాదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కయాదు లోహర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, విద్యార్థినులు విద్యాసంస్థలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎదుర్కొనే వేధింపుల సమస్యపై మరోసారి చర్చ మొదలైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు మరింత బలోపేతం కావాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు

ప్రస్తుతం కయాదు లోహర్ పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'ఇధయమ్ మురళి' జూలై 10న విడుదల కానుండగా, 'ఇమ్మోర్టల్' జూలై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే 'ఐ యామ్ గేమ్', 'ఖలీఫా', 'ది ప్యారడైజ్' వంటి చిత్రాలతో పాటు హీరో సూర్య నటిస్తున్న మరో చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. న్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103